

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 243, పేజీలు : 8+4 వెల : 8.00


## ఇరాన్‌లో వేర్పాటువాదుల దాడి: 25 మంది మృతి

5లో

## రాజ్యసభలో విపక్షనేత పదవి ఎవరికి?

# నేడు దుర్గమ్మకు సిఎం పట్టు వస్త్రాలు

### అమ్మవారి సేవలకు ఇరిగేషన్ స్థలం: మంత్రి కొట్టు సత్యనారాయణ

### దుర్గమ్మకు చినజియర్ స్వామి సారె

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** కడగంటి చూపుతో సకల సిరులనొసగే మహాలక్ష్మి దేవిగా బెజవాడ దుర్గమ్మ భక్తులను అనుగ్రహించింది. శనివారం మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మను దర్శించుకోటానికి భక్తులు వెల్లువలా తరలివచ్చారు. ఎక్కడ చూసినా దుర్గమ్మ నామస్మరణే. ఆలయ పరిసర ప్రాంతాలన్ని భక్తులతో నిండిపోయాయి. అధికారులుఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ భక్తులకు నిరంతంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఢిల్లీరావు, నగర సిపి క్రాంతిరాణాటాటా, ఆలయ ఇఒ డి భ్రమరాంబ ఇతర శాఖాధికారులు అధికారులకు భక్తుల తీవ్రతను బట్టి ఆదేశాలు జారీ చేస్తూ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులకు దర్శనమయ్యేలాచేయడంలో

≫2



# ఇప్పటిదాకా 66 స్కిల్ హబ్‌లు

### మొత్తం 175 నియోజకవర్గాల్లో ఏర్పాటుకు కృషి ● యువతకు ఉపాధిని కల్పించే దిశలో ప్రోత్సాహం ● రాష్ట్రంలో 30 పైగా నైపుణ్యాభివృద్ధి కాలేజీలు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడాని వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణాత్మకంగాను, ప్రయోగాత్మకంగాను చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 66 స్కిల్ హబ్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. 10వ తరగతి,ఇంటర్‌లు ఉన్నవారితో సహా ఇంకా ఆపై ఉన్నత విద్యా అర్హతలున్న వారికి,వారి అభిరుచులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను అందించే దిశలో చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 175 శాసనసభా నియోజకవర్గాలో స్కిల్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.మొదటి విడుతలో ఇప్పటికే 66 హబ్‌లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో మిగిలిన వాటిని రెండవ విడుతలో అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటితో పాటు నైపుణ్యాభివృద్ధి కళాశాలలను ఏర్పాటు చేస్తుంది.నూతన ఏర్పాటు అయ్యే పరిశ్రమల్లో స్థానికులకే అవకాశం కల్పించేందుకు వీలుగా ఈకార్యచరణను పటిష్టంగా ఏర్పాటు చేస్తోంది. యువతలో సృజనాత్మకతను గుర్తించి, ఆయా నైపుణ్యరంగాల్లో వారికి ప్రోత్సా హం ఇచ్చేదిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.మారుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని రాష్ట్రీయ స్థాయిలో విద్యార్థులు అందిపుచ్చుకుని చదవు పూర్తయిన వెంటనే ఉపాధి కల్పించే దిశలో కార్యచరణ అమలు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా డిగ్రీ విద్యావిధానంలోను,సాంకేతిక కోర్సులోను మార్పులు చేస్తుంది. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడంతో పాటు అంతర్జాతీయ పోటీ రంగంలో రాష్ట్ర విద్యార్థులు దీటుగా నిలిచేందుకు వీలుగా ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఎం జగన్మోహనరెడ్డి స్వయం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులనుంచి తాజా సమాచారాన్ని తీసుకుని, అందుకు అనుగుణంగా పనులు వేగవంతంగా జరిగేందుకు వారికి మార్గదర్శకాలు అందజేస్తున్నారు,అనేకాంశాలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా ఉపాధి కల్పించే దిశలో చర్యలు

≫2




# ఇక కొత్త డిజిటల్ ప్రపంచం

### 5జి సేవలను ప్రారంభించిన ప్రధాని మోడీ

### 130 కోట్ల మంది భారతీయులకు టెలికాం అందిస్తున్న బహుమానం

### ఢిల్లీలో ఉండి స్వీడన్‌లో కారునడిపిన ప్రధాని

**న్యూఢిల్లీ:** 5జి టెక్నాలజీ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 21వ శతాబ్దంలో ఇది చరిత్రాత్మకమైన రోజు అని ప్రధాని అన్నారు. ప్రధాని మోడీ శనివారం 5జి స్పెక్ట్రమ్ సేవలను ప్రారంభించారు. అంతకుముందు ఆయన 6వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. 5జి సేవలు దేశంలో కొత్తశకానికి నాంది పలికాయని, 130 కోట్ల భారతీయులకు టెలికాం పరి

≫2

# 92 గ్రూప్-1 ఉద్యోగాలకు నోటిఫికేషన్

## 17అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం మరో పర్యాయం శుభవార్త తెలిపింది.92 గ్రూప-1 ఉద్యోగాలకు,17 అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్ స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసింది.గ్రూప్-1 పోస్టుల భర్తీకి రాతపరీక్ష కచ్చితంగా ఉంటుంది.దీంతో పాటుగా ఇంటర్వ్యూలను కుడా నిర్వహిస్తారు.గతంలో రద్దుచేసిన ఇంటర్వ్యూలను ప్రభుత్వం తాజా పునరుద్ధరించింది.ఇక పోతే గ్రూప్-1 ఉద్యోగాలకు ఈ నెల 13నుంచి నవంబర్ 2వ తేదివరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ ఎగ్జామ్ డిసెంబరు 18న జరుగుతుంది,ఇందులో ఎంపికైన వారికి వచ్చే ఏడాది మార్చి15న మెయిన్స్ జరగనున్నాయి.పూర్తి వివరాలకు హెచ్‌టీటీపీఎస్://పీఎస్‌సీ.ఎపి.జీఓవి.ఐఎన్/ అని ఆంగ్లంలో కొట్టి వెబ్‌సైట్‌లో సంప్రదించాల్సి వుంటుంది.

17 అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్ స్పెక్టరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైన క్రమంలో నవంబరు 2నుంచి నవంబర్22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.




అవార్డులు అందుకుంటున్న మంత్రి ఆదిమూలపు, అధికారి శ్రీలక్ష్మి

# రాష్ట్రానికి స్వచ్ఛ సర్వేక్షణ అవార్డుల పంట

### విజయవాడ, విశాఖ సహా పలు ప్రాంతాలకు 11 అవార్డులు

**నందిగామ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డుల పంట పండింది.దేశ రాజధానిలో జరిగిన స్వచ్ఛ అమృత మహోత్సవంలో ఏపీకి ఏకంగా 11 స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు లభించాయి.క్లీన్ మునిసిపాలిటీ విజయవాడ, క్లీన్ బిగ్ సిటీగా అవార్డులు అభించాయి, పరిశుభ్రత విషయంలో ఈ రెండు నగరాల సాధించిన ప్రగతికి జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయి.,ఈ అవార్డులను మున్సిపల్, పట్టణ, నగరాభి వృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సరేష్, మున్సిపల్ అధికారి శ్రీలక్ష్మి

≫2







# 'గరుడ'సేవకు అసాధారణ రద్దీ!



గరుడసేవకు కొన్నిగంటల ముందే నిండిన మాఢవీధులు

## ఉదయం 11గంటలకే నిండిన గ్యాలరీలు

## సౌకర్యాలు సంతృప్తికరం అయినా తప్పని తిప్పలు

**తిరుమల, అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...ఆపై పెరటాసి మాసం శనివారం కావడంతోబాటు గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి గరుడసేవ జరగడంతో ఉదయం 11గంటలకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. గరుడ సేవ రద్దీ ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేపట్టారు. మాఢవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాలగేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ప్రకటించడంజరిగినా అనూహ్యంగావచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ వీక్షణకు ఆంధ్రప్రదేశ్ నుంచేగాక తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. శనివారం మధ్యాహ్నం 12గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులు నిండిపోయారు. వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహస్వామి గేట్, పడమరమాఢవీధి గేట్ల వద్ద వాగ్వాదానికి దిగారు. గ్యాలరీలు నిండిపోవడంతో ఎక్కడ భక్తులను అక్కడే నిలువరించారు. దాదాపు 70వేలమందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. శనివారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఏకంగా గ్యాలరీలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఆనవాయితీ ప్రకారం శనివారం ఉదయమే గరుడసేవకు ముందు వరుణుడు పలకరించాడు. చిరుజల్లులు కురిసినా భక్తులు గ్యాలరీలను వీడలేదు.

గరుడసేవరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి ,పోలీసు అధికారులు మధ్యాహ్నం 1గంటకే నాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 38ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం 12వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది. ఆ తరువాతవచ్చే వాహనాలకు తిరుపతి జిల్లా పోలీసులు వాహనాల పార్కింగ్ పాసులు జారీచేసినా తిరుమలకు అనుమతించలేదు. దీంతో సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులుకూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. కాగా శనివారం మధ్యాహ్నం 1గంటతరువాత భక్తులను మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి అనుమతించలేదు. గేట్లు మూసేయడంతో భక్తులు అసహనం, నిరసన తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు తిరుమలలో ఆలయ తూర్పుమాఢవీధి, దక్షిణ మాఢ, ఉత్తరపడమర వీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. గ్యాలరీల్లోని భక్తులకు 1600మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ, మజ్జిగ పంపిణీచేశారు. తిరుమలలో పలుప్రాంతాల్లో భక్తులకు వీలుగా జర్మన్ షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తులను రాత్రి 9గంటల తరువాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవలందించారు.



## స్కందమాత అలంకారంలో

# జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 1, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో వెలసిన అమ్మవారికి జ్ఞాన ప్రసూనాంబ దేవిని స్కంధమాత అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకోసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరధాన్ని తీర్చుతున్నారు. ఆలయంలోనే కాకుండా అనుబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు.

పోటీలు పడి అలం కారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అను బంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలంనుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు. ఇక్కడ 9రోజులపాటు ఉత్సవాలను నిర్వహిం చటం ఆనవాయితి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అనుబంధంగా ఉన్న ఆలయా లకు మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు నిర్వహించాల్సిన మహాకుంభాభిషేకాలు శాస్త్ర ప్రకారం నిర్వహించటం లేదు. ఈ దుస్థితిని గుర్తించిన ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించి కనకాచలంపై వెలసిన ఆలయానికి కుంబాభిషేకం నిర్వహించారు. ఇక్కడ నవరాత్రి ఉత్సవాలసందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసారు. ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.

ఇక ముత్యాలమ్మగుడి వీధిలని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తు న్నారు. కాగా దక్షిణ కాళిమాత ఆలయం, పానగల్ లోని పొన్నాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహా లకు విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. శని వారం జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, ముత్యా లమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయం అమ్మవారి విగ్రహాలకు కాత్యాయిని అలంకారం నిర్వహించారు.



## గోవిందుని సేవలో

# తమిళనాడు సిజె జస్టిస్ రాజు

**తిరుమల, అక్టోబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభం మొక్కారు. శ్రీనివాసుడిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఓ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను, చిత్ర పటాన్ని అందించారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు

# రూ.10లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకు చేరుకున్న భక్తులకు లేదనకుండా అక్షయపాత్రలా అన్నప్రసాదాలు అందిస్తున్న ట్రస్ట్కు దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం విజయవాడకు చెందిన నందినిఫార్మా అధినేత జక్కా సీతారామాంజనేయులు 10లక్షల రూపాయలు చెక్కును శనివారం ఉదయం ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో వైవి సుబ్బారెడ్డికి దాత అందజేశారు. దాత కుటుంబసభ్యులను ఛైర్మన్ సుబ్బారెడ్డి అభినందించారు.

## రాష్ట్రంలో పలువురు


# ఐఎఎస్లు బదలీ

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐపిఎస్లను ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యత రీత్యా బదిలీ చేసింది. ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ ఉత్తర్వులు జారీ చేసారు. సెర్ప్ సీఈవోగా ఉన్న ఇంతియాజ్ను బదిలీ చేసింది. ఆయనను మరో కీలకమైన బాధ్యతను అప్పగించింది, రాష్ట్ర అదనపు సీసీఎల్ఏ కం సెక్రటరీగా నియమించింది. సెర్ప్ సీఈవోగా ఎం.గౌతమిని నియమించింది. ఈ రంగంలో కొన్ని సంస్కరణలను తీసుకుని వస్తున్న క్రమంలో గౌతమికి ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించిందంటున్నారు. ఏపీ డెయిరీ డెవలప్మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీగా ఎ.బాబు బదిలీ అయ్యారు.

## ఐదేళ్ల పసిపిల్లను

# పోలీసులు బెదరిస్తారా?

### చింతకాయల విజయ్ ఇంట్లో పోలీసుల తీరుపై చంద్రబాబు మండిపాటు



**మంగళగిరి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడి తనయుడు, టిడిపి యువనేత చింతకాయల విజయ్ ఇంట్లోకి దోపిడీ దొంగల్లా పోలీసులు చొరబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్న అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయ్ ఇంట్లో చిన్నపిల్లలను, పనివాళ్లను భయభ్రాంతులను చేసేలా సిఐడి పోలీసులు వ్యవహరించిన తీరు దారణం అన్నారు. ఐదేళ్ల వయస్సున్న పసిపిల్లను పోలీసులతో భయపెట్టే నీచమైన స్థితికి జగన్ రెడ్డి దిగజారాడని విమర్శించారు. సిఐడి పోలీసులు నోటీసులు ఇచ్చేందుకువస్తే, డ్రైవర్పై దాడి చేయడం ఎందుకు అని ప్రశ్నించారు. కేసులు, విచారణల పేరుతో పోలీసులను రౌడీల్లా ప్రతిపక్ష నేతలపైకి జగన్రెడ్డి ఉసిగొల్పుతున్నాడని మండి పడ్డారు. బీసీ నేత అయ్యన్నపాత్రుడు కుటుంబంపై మొదటి నుంచీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. జగన్రెడ్డి ప్రభుత్వం గతంలో నర్సీపట్నంలో అయ్యన్న ఇంటిపై ఇలాగే దాడి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రోజుకో సిఐడి కేసు, వారానికో అరెస్టు తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు మరేమీ చేయడంలేదని ఎద్దేవ చేశారు. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే ప్రతిపక్షానికి ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిఐడి లాంటి విభాగాన్ని అడ్డుపెట్టుకొని వేధింపులతో పాలన సాగించడం వైసీపీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని విమర్శించారు.

# మరో ఏడాది పాటు రాష్ట్రంలో మద్యం పాలసీ కొనసాగింపు

**విజయవాడ, అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రస్తుతం అమలులో ఉన్న మద్యం పాలసీని యథాతథంగా మరో ఏడాది పాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవానికి సెప్టెంబరు 30తో అమలులో ఉన్న మద్యం పాలసీ ముగిసిపోయింది. శనివారం నుంచి ఈ పాలసీ కొనసాగింపు చేస్తూ రాష్ట్ర అబ్కారీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఉత్తర్వులు జారీ చేసారు, 2023 సెప్టెంబరు30 వరకు ఈ పాలసీ కొనసాగుతుంది. రాష్ట్రంలో మూడేళ్ల కితమే ప్రభుత్వం దశలవారి మద్యనిషేధ కార్యక్రమంలో భాగంగా బెల్టు షాపులను తొలిగించింది. వీటిని తిరిగి తెరవకుండా అణచివేసింది. మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులు నిర్వహించకుండా చర్యలు తీసుకుంది.

ప్రభుత్వమే స్వయంగా 2,934 మద్యం దుకాణాలను ప్రభుత్వమే నూతన మద్యం పాలసీని అనుసరించి నిర్వహిస్తోంది. మద్యం ధరలను పెంచి విక్రయిస్తోంది. దీని వలన మద్యం అమ్మకాలు గణనీయంగా తగ్గినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది కుడా గత ఏడాది మాదిరిగానే మద్యం పాలసీని కొనసాగిస్తోంది. ప్రభుత్వం మద్యం దుకాణాల సంఖ్యను తగ్గిస్తోందని కొందరు భావించినప్పటికిని అది జరుగలేదు.

# ఎపికి 5జి సేవలు విస్తరింపచేయాలి

### ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, అక్టోబరు1 , ప్రభాతవార్త :** ఐటీ, ఎల క్ట్రానిక్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్కు 5జి సేవలు విస్తరింపచేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్కోరారు. దేశంలో తొలిసారిగా 5జి సేవలను భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన డిజిటల్ ఇండియా కాన్ఫరెన్స్కు ఆంధ్రప్రదేశ్ నుంచి మంత్రి అమర్నాథ్తో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఐటీ శాఖ మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఐటి, ఎలక్ట్రానిక్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్ర ప్రదేశ్కు 5జిసేవలు అందుబాటులోకివస్తే, ఈ రంగంలో మరింత బలోపేతం అవుతుందని కేంద్రమంత్రికి వివరించారు. దీనిపై కేంద్రమంత్రి సుముఖత వ్యక్తం చేశారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

## 43 పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్ చాట్ల

**ఎ కొండూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఆదేశాల మేరకు తిరువూరు నియోజకవర్గం లోని ఎ కొండూరు మండలం ఉన్న 43 ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. 243 పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను ఇంకా ఇతర సదుపాయాలను తహశీల్దార్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. అసెంబ్లీకి ముందస్తు ఎన్నికల ఊహాగానాలమేరకు రెవిన్యూ అధికారులు పోలింగ్ సందర్శన, సదుపాయాల కల్పనకు కసరత్తు చేస్తున్నట్లు ఆయా పార్టీల నాయకులు భావిస్తున్నారు. తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు వెంట మాధవరం విఆర్వో గవ్వలపల్లి రవికుమారి పాల్గొన్నారు.

# మూల నక్షత్రం సందర్భంగా బెజవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 1,ప్రభాతవార్త:** మూల నక్షత్రం సందర్భంగా 1వ తేదీ రాత్రి 11 గంటల నుండి ఆదివారం రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ను మళ్లించనున్నట్లు విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.

**ఇరువైపుల ట్రాఫిక్ మళ్ళింపులు:**

1. గద్దబొమ్మ, కెఆర్ మార్కెట్, కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా హైదరాబాద్ వైపువెళ్లే సిటీ, ఆర్టీసి బస్సులను పండిట్ నెహ్రూ బస్టాండు నుండి-పిసిఆర్- చల్లపల్లి బంగ్లా-ఏలూరు లాకులు-బిఆర్టీఎస్ రోడ్-బుడమేరు వంతెన- పైపుల రోడ్-వైవిరావు ఎస్టేట్-సివిఆర్ ఫ్లై ఓవర్-సితార-గొల్లపూడి వై జంక్షన్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపుకు మళ్ళిస్తామని పేర్కొన్నారు. పియన్బియస్ సిటీ బస్టాండు నుండి లోబ్రిడ్జి వైపుకు ఆర్టీసి బస్సులు అనుమ తించబడవని ఆయన స్పష్టం చేశారు.
2. ప్రకాశం బ్యారేజి మీదుగటా తాడేపల్లి, మంగళగిరి వైపు వెళ్లేవాహనాలు కనకదుర్గమ్మ వారధి వైపుగా వెళ్లాలని తెలిపారు.
3. భవానీపురం వైపు నుండి నగరంలోకి వచ్చే కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు కుమ్మరిపాలెం- సితార-కబేళా-సివిఆర్ ఫ్లై ఓవర్-మిల్క్ ప్రాజెక్టత-చిట్టినగర్-విజిచౌక్-పంజా సెంటర్- పండిట్ నెహ్రూ రోడ్- లోబ్రిడ్జి ద్వారా నగరంలోకి అనుమతిస్తామని పేర్కొన్నారు.
4. పిసిఆర్ వైపు నుండి భవానీపురం వైపు వెళ్ళే కార్లు, ద్విచక్ర వాహనాలులోబ్రిడ్జి-కెఆర్ మార్కెట్- బిఆర్పి రోడ్-పంజా సెంటర్-విజి చౌక్ చిట్టినగర్- సొరంగం- సితార-గొల్లపూడి బైపాస్ మీదుగా వెళ్లాలని తెలిపారు.

1.10.2022 రాత్రి 11 గంటల నుండి 2.10.22 రాత్రి 11 గంటల వరకు తాడేపల్లి వైపు నుండి ప్రకాశం బ్యారేజి మీదకు, సీతమ్మ వారి పాదాల వైపు నుండి ప్రకాశం బ్యారేజి-పిఎస్ఆర్ విగ్రహం-ఘాట్ రోడ్-కుమ్మరిపాలెం వరకు, కనకదుర్గా ఫ్లై ఓవర్ మీదుగా ఎటువంటి వాహనాలను అనుమతించమని పేర్కొన్నారు.

హైదరాబాద్ నుండి విశాఖపట్నం, విశాఖ నుండి హైదరాబాద్ వైపుకు భారీ, మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్లింపులు:

- ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు-మైలవరం-నూజివీడు-హనుమాన్జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయి.

విశాఖపట్నం నుండి చెన్నై, చెన్నై నుండి విశాఖపట్నం వైపుకు భారీ, మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

- హనుమాన్జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ-పామర్రు-అవనిగడ్డ-రేపల్లె-బాపట్ల-చీరాల-త్రోవగుంట-ఒంగోలు జిల్లా మీదుగా ఇరువైపులా మళ్ళించబడతాయి.

గుంటూరు నుండి విశాఖపట్నం, విశాఖపట్నం నుండి గుంటూరు వైపుకు భారీ, మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

- గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను బుడంపాడువద్ద తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ, పామర్రు-గుడివాడ- హనుమాన్జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయని స్పష్టం చేశారు.
- చెన్నై నుండి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్పల్లి మీదుగా ఇరువైపులా హైదరాబాద్ మళ్ళించ బడతాయన్నారు.

దర్శనానికి వచ్చే భక్తులు తమ వాహనాలను నిర్ధేశించబడిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలని, వారి వాహనాలను ఇతర ప్రాంతాలలో పార్క్చేసి భక్తుల రాకపోకలకు అంతరాయం కల్గించవద్దని విజ్ఞప్తి చేశారు.

# 'ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తి ఉండాలి'



క్రీడాకారులతో పరిచయం చేసుకుంటున్న ఎస్సివి నాయుడు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 1 ప్రభాతవార్త:** గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క క్రీడాకారునిలో 'క్రీడాస్ఫూర్తి' ఉండాలని మాజీ శాసనసభ్యుడు ఎస్సివి నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణలో శనివారం పోటీలు ప్రారంభానికి ఆయన ముఖ్యఅతిదిగా విచ్చేసారు. ఈ సందర్భంగా 13జిల్లాల క్రీడాకారులతో ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13 సంవత్సరాలతరువాత శ్రీకాళహస్తికి ఇంటర్డిస్ట్రిక్ట్ బాల్బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. కళాకారులు, క్రీడాకారులకు నిలయమైన శ్రీకాళహస్తిలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో టెన్నిస్పోటీలు నిర్వహించిన ఘనత ఉందన్నారు. అంతేకాక బాల్బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారుచేయటంలో జిల్లాలో శ్రీకాళహస్తి ముందంజలో ఉందన్నారు. మూడు రోజుల పాటు ఇక్కడ జరుగుతున్న బాల్బ్యాడ్మింటన్ పోటీలకు 500మందిక్రీడాకారులు హాజరు కావటం శ్రీకాళహస్తికే గర్వకారణమన్నారు. ఇలాంటి పోటీలనుప్రోత్సహించి క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయటానికి కృషి చేయటం అభినందనీయం అన్నారు. ఇందుకు బాల్బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ను అభినందించారు. ఇక ఇక్కడకు వచ్చిన క్రీడాకారులకు సదుపాయాలు కల్పించటంలో చొరవ చూపటం పోటీల నిర్వహణకు ప్రజాప్రతినిధి సహాకరించటం వచ్చిన వారికి చక్కటి ఏర్పాట్లు చేయటంను స్థానిక నిర్వాహాకుల్ని అభినందించారు. గతంలో కూడా ఇక్కడ పోటీలు నిర్వహించారని అయితే అప్పటికి ఇప్పటికి పోటీల్లో ఎంతో మార్పువచ్చిందని యువ క్రీడాకారులు పోటీతత్వం పెరిగిందన్నారు.

**4 మ్యాచ్లు గెలిచిన చిత్తూరుజిల్లా:**

రాష్ట్ర స్థాయిలోని 13జిల్లాల క్రీడాకారులతో జరుగుతున్న ఇంటర్డిస్ట్రిక్ట్ పోటీలకు సంబంధించి శనివారం మధ్యాహ్నం ఓ వైపు వర్షం కురుస్తున్నా క్రీడాకారులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. సాయంత్రం వరకు జరిగిన పోటీల్లో చిత్తూరు జిల్లా మెన్ముందంజలో ఉన్నారు. వారు ఆడిన 5 మ్యాచ్లతో 4 మ్యాచ్లు గెలిచి చిత్తూరుజిల్లా క్రీడాకారులు ముందంజలో ఉన్నారు. ఇక ఇతర పోటీల వివరాల్ని పరిశీలిస్తే తూర్పు గోదావరిజిల్లా క్రీడాకారుడు కృష్ణ, పశ్చిమ గోదావరి, అనంతపురం, కర్నూలు జిల్లాలపై గెలుపొందినట్లు ప్రకటించారు. కాగా పశ్చిమ గోదావరి జిల్లా క్రీడాకారుడు చిత్తూరు, కర్నూలు జిల్లాలపై గెలుపొందారు. ఇక అనంతపురం జిల్లాకుచెందిన క్రీడాకారుడు పశ్చిమ గోదావరి, చిత్తూరుజిల్లాలపై గెలుపొందారు. చిత్తూరుజిల్లా కర్నూలు జిల్లాపై గెలుపొందారు.

# షార్ కాలనీలలో పసుపుపచ్చ తోరణాలు



**శ్రీహరికోట (తడ), అక్టోబరు 1 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో పనిచేసే ఉద్యోగుల కాలనీలు ఈ దసరాకు పచ్చటి తోరణాలతో కనువిందు చేస్తున్నాయి. పసుపుపచ్చ పూలతో అలంకరించిన బతుకమ్మలు సందడి చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలతో దసరా వేడుకలను ఈ సారి నిర్వహిస్తున్నారు. రెండేళ్లుగా కొవిడ్ బాధ పీడించిన తర్వాత ఈ సారి దసరా సంబరాలు షార్ కాలనీలలో అంబరాన్ని తాకుతున్నాయి. పులికాట్ నగర్, స్వర్ణముఖి నగర్, పినాకిని నగర్ పేర్లతో వెలసిన ఈ కాలనీలలో సహజంగానే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే తెలంగాణకు చెందిన ఉద్యోగుల కుటుంబాలు ఈసారి ఇక్కడ బతుకమ్మను ఆడుతున్నారు. 9 రోజుల పాటు నవరాత్రుల సందర్భంగా మహిళలు ఉత్సాహంగా కమిటీలుగా ఏర్పడి పండుగ జరుపుకుంటున్నారు. ప్రతి సాయంత్రం పిల్లలు వీరితో జత కలుస్తున్నారు. ఈ ఆటపాటలకు కేవలం తెలంగాణ వారే కాకుండా ఇతర రాష్ట్రాల ఉద్యోగుల కుటుంబాలు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఈ కాలనీలలో వీరి ఆటపాటలను స్థానికులు కూడా ఆసక్తిగా భక్తిగా తిలకిస్తున్నారు. రోజుకొకవిధంగా ముందుగానే పండగ పేర్లు పెట్టుకొని తంగేడు పూలు, బంతిపూలతో బతుకమ్మలను అలంకరించి కోలాటాలు, నృత్యాలతో ఆడిపాడటం విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతరిక్ష ప్రయోగాల విజయాలతో పాటు సాంస్కృతిక సంబరాలలోనూ తామేమీ తీసిపోమంటూ ఇక్కడి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు దసరా పండుగను ఈ విధంగా జరుపుకొని ఉత్సాహంతోముందుకు సాగుతున్నారు.

దేశంలో నైరుతి రుతుపవనాల కాలంముగిసి, ఈశాన్య రుతుపవనాల సీజన్ ప్రారంభమవుతోంది. జూన్ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాలు, అక్టోబర్ 1 నుండి డిసెంబరు నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాల సీజనుగా లెక్కకడతారు. జూన్ నెలలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలుకొన్ని రాష్ట్రాల్లో అత్యధిక వర్షపాతాన్ని నమోదు చేయగా, మరికొన్ని రాష్ట్రాల్లో దాని ప్రభావంకనిపించలేదు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాల ఆగమన నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య రుతుపవనాల సమయంలో కురిసే భారీ వర్షాల కారణంగా ఏర్పడే వరద ముప్పు సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమిళనాడు తదితర రాష్ట్రాలు సిద్ధమయ్యాయి. నైరుతి రుతుపవనాల కారణంగా తెలుగురాష్ట్రాల్లో సంతృప్తికరమైన వర్షాలుకురిసి రిజర్వాయర్లు, చెరువులు నీటి కళను సంతరించుకున్నాయి. ఈ సీజన్‌లో దేశంలోని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలతో ఉధృతమైన వరదలతో కకావికలం కాగా, లక్షలాది మంది వరదల కారణంగా నిరాశ్రయులయ్యారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజనులో కొన్నిచోట్ల ఎక్కువ, మరికొన్నిచోట్ల తక్కువగాను వర్షాలు కురుస్తూ వాతావరణంలో అనూహ్యమైన మార్పులు సంభవించాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ నైరుతి రుతుపవనాల సీజన్ మొత్తంలో గతంలో ఎన్నడూలేని విధంగా అధికవర్షాలు కురిశాయి. ఈ రెండు రాష్ట్రాల్లో వర్షాలు వ్యవసాయానికి ఊపిరిపోశాయి. అయితే కొన్నిచోట్ల అతిభారీ, కుండపోత వర్షాలతో అన్నదాతల ఆశలపై నీళ్లుచల్లాయి. వరదలు కారణంగా వివిధ ప్రాంతాల్లో పంటలు దెబ్బతిని రైతులు భారీగానష్టాలను చవిచూడాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంకంటే మించిన వర్షపాతం నమోదు కావడం విశేషం. వీటిలో ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మాత్రం సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రిక్డాయింది.

# ఆశ, నిరాశల మధ్య నైరుతి నిష్క్రమణం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ ఆశ, నిరాశా జనకంగా ముగిసింది. ఈ రుతుపవనాల సమయంలో అంటే జూన్ 1వ తేదీ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో సాధారణం కంటే మించి వర్షాలు కురియగా, మరికొన్ని రాష్ట్రాల్లో లోటు ఏర్పడింది. ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయం, దానిపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడిన పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, సేవా రంగాలకు నైరుతి రుతుపవనాలు మంచి ఊపునిచ్చాయి. దేశంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రస్తుతం తెలంగాణతోపాటు, దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో గాలి దిశ మారి ఈశాన్య రుతుపవనాల రాక ప్రారంభమైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశంలో సగటు వర్షపాతం కంటే 7శాతం ఎక్కువగా నమోదైంది. అయితే ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, త్రిపుర, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. వివిధ రాష్ట్రాలతోపాటు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో సాధారణం కంటే మించి అత్యధిక వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశవ్యాప్తంగా సగటు సాధారణ వర్షపాతం 865 మిల్లీ మీటర్లు కాగా, 7శాతం అధికంగా 921.7 మిల్లీ మీటర్లు నమోదైంది. తెలంగాణలో సాధారణ వర్షపాతం 721.2 మిల్లీకు గాను 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 515 మిల్లీ మీటర్లకు 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. మరోపక్క మణిపూర్ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 1033 మిల్లీ మీటర్లుకు గాను 47 శాతం లోటుతో 543.2 మిల్లీ మీటర్లు, మిజోరంలో 1617.3 మిల్లీమీటర్లకు 22 శాతం లోటుతో 1264.1 మిల్లీ మీటర్లు, త్రిపురలో 1384.8 మిల్లీ మీటర్లుకు 24 శాతం లోటుతో 1056.7 మిల్లీ మీటర్లు, జార్ఖండ్‌లో 1018.3 మిల్లీ మీటర్లకు 21 శాతం లోటుగా 803.9 మిల్లీ మీటర్లు, బీహార్‌లో 987.9 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను, 31 శాతంలోటు ఏర్పడి 879 మిల్లీ మీటర్ల మేర నమోదైంది. ఈ రుతుపవనాలు సకాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోకి ప్రవేశించడం, అన్ని ప్రాంతాల్లోనూ సమృద్ధిగా వర్షాలు కురియడంతో ఖరీఫ్ పంటల సాగు జోరుగా సాగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఆర్థిక రంగానికి పెద్ద చోదక శక్తిగా నిలిచాయి. జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకూ నాలుగు నెలల పాటు నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో సమృద్ధిగా వర్షాలు కురిపించాయి. రుతుపవనాలకు



అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాలు జతకలవడంతో ఈ కాలంలో రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడ్డాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తుండగా, ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఎండ కాస్తున్న సమయంలో అప్పటికప్పుడు కారుమేఘాలు ఏర్పడి కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. తెలంగాణలో నైరుతి రుతుపవనాల కాలంలో 33 జిల్లాలకు కేవలం 2 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం 721.2 మిల్లీ మీటర్లు కాగా, 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు రికార్డయింది. జూన్ నెలలో 129.3 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 150.6 మిల్లీ మీటర్లు, జూలైలో 244.4 మిల్లీ మీటర్లకు 539.9 మిల్లీ మీటర్లు, ఆగస్టులో 219.6 మిల్లీ మీటర్లకు 186.2 మిల్లీ మీటర్లు, సెప్టెంబర్ నెలలో 127 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 180 మిల్లీ మీటర్ల నమోదైంది. రాష్ట్రంలోని నారాయన్‌పేట్, ములుగు, సిద్దిపేట్, సిరిసిల్లా, కరీంనగర్, భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రికార్డయింది. నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో సాధారణ వర్షపాతం, మిగిలిన జిల్లాలో అధిక వర్షపాతం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల సీజన్‌లో తెలంగాణలో రికార్డు స్థాయిలో కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. గత 10 ఏళ్లలో సెప్టెంబర్ నెలలో ఎన్నడూ లేనంత అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆ నెల 10వ తేదీన ఉదయం 8.30 గంటల నుండి 11వ తేదీ ఉదయం 8.30 గంటల వ్యవధిలో కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లిలో అత్యధికంగా 351 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇంతకు ముందు అత్యధికంగా 2019 సెప్టెంబర్ 18వ తేదీన నల్లగొండలో 218 మిల్లీ మీటర్లు కురిసింది. తెలంగాణలో 1908 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ 24 గంటల వ్యవధిలో అత్యధిక వర్షం ఖమ్మం జిల్లా కోహెడ్‌లో 1996 జూన్ 17వ తేదీన 675 మిల్లీ మీటర్లు, రెండో అత్యధిక రికార్డు 1983 అక్టోబర్ 6న నిజామాబాద్‌లో 355 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల కాలంలో భాగ్యనగరం హైదరాబాద్ భారీ వర్షాతో పలుమార్లు జలమయం అయింది. చాలా ప్రాంతాలు కేవలం గంటల వ్యవధిలోనే నీట మునుగుతున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చినా మహానగరంలోని చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. మళ్లీ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతోంది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరగంట వర్షానికే హైదరాబాద్ మహానగరం అల్లాడుతోంది. రోడ్లపైకి వరద, ఇళ్లలోకి బురద చేరడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో జోరు వానలు కురవడంతో రహదారులపైకి వరద నీరు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, రహదారుల పైకి, ఇళ్లల్లోకి వరద నీరుచేరడంతో నగర ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే నైరుతి రుతుపవనాల సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ వర్షపాతం 515మిల్లీ మీటర్లకు గాను 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. ముఖ్యంగా వైఎస్సార్ జిల్లా, కర్నూలు, విశాఖపట్నం, ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సాధారణం కంటే స్వల్ప లోటు ఏర్పడింది. కాగా నైరుతి రుతుపవనాలు తిరోగమనానికి తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అలాగే కోస్తా నుండి బంగాళాఖాతం మీదుగా ఉత్తర అండమాన్ సముద్రం వరకూ ద్రోణి విస్తరించింది. కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం వీటి ప్రభావంతో తెలంగాణలోని మహబూబ్‌నగర్, సూర్యాపేట్, హైదరాబాద్ వివిధ జిల్లాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణం నెలకొంది. నైరుతి రుతుపవనాల తిరోగమన సమయంలో కొన్ని చోట్ల వేసవిలా ఎండలు మండిపోతే, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. మొత్తంగా ఈ నైరుతి రుతుపవనాల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఆశానకంగా వర్షాలు కురిశాయి. ●

విశ్లేషణ

రాజస్థాన్

# .. కప్పులో తుఫాను

**ఎ.వి.వి ప్రసాద్**

కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నిక పార్టీని కొత్త సంక్షోభంలోకి నెట్టివేయడం చూస్తే, తెలివితేటలున్న వారు ఎక్కువగా ఉన్నా ఎటువంటి సమస్యలు వస్తాయో తేలికగా అర్థమవుతుంది. లేక, లేక ఇంతకాలానికి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక ప్రకటించడమేమిటి? అది కొందరి రాజకీయ భవిష్యత్తుకు చివరి వాక్యం కావడమేమిటి? అనిపిస్తుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రిగా అశోక్ గెహ్లాట్ తన పనితాను చేసుకువెడుతున్నారు. ఎవరి విషయంలోను అనవసరంగా జోక్యం చేసుకోరనీ, పెద్దమనిషి తరహాలో వ్యవహారిస్తారనీ ఆయనకు మంచిపేరే ఉంది. అంతేగాక గతంలో రాజీవ్ గాంధీకి, ఇప్పుడు సోనియా, రాహుల్ గాంధీలకు కూడా ఆయన అత్యంత 'విశ్వాస పాత్రు'డైన నాయకుడే. అందుకే, అధ్యక్ష ఎన్నిక షెడ్యూలు ప్రకటించగానే, అశోక్ గెహ్లాట్‌కే తొలుత పార్టీ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సరిగ్గా సమస్య కూడా అక్కడే మొదలయింది. గత రెండు వారాలుగా అది రాజుకొని రాజుకొని రకరకాల మలుపులు తిరిగి అశోక్ నోటి వెంట 'నేను పోటీ చేయను' అని చెప్పించింది. పార్టీ అధ్యక్ష పదవికి నేనే తగిన వాడినని ప్రకటించిన అశోక్ తాను పోటీ చేయడంలేదని ప్రకటించడానికి మధ్య దాదాపు వారం రోజులపాటు పెద్ద తుఫానే పార్టీని కుదిపివేసింది. కాంగ్రెస్ అధిష్టానం పిలిచి పార్టీఅధ్యక్ష పదవి ఇస్తానంటే, దానితోపాటు ముఖ్యమంత్రి పదవి కూడా వదలనంటూ గెహ్లాట్ మొరాయించడం ఆయన అతితెలివికి పరాకాష్ట. మూడు సార్లు ముఖ్యమంత్రిగా, నాలుగు దశాబ్దాలుపైగా రాజకీయ జీవితంలో ఎన్నో కీలకపదవులు అధిష్టించిన నేతగా సాధించిన పేరును పణంగా పెట్టి ముఖ్యమంత్రి పదవి కోసమే ఆయన పట్టుపట్టడం ఆశ్చర్యకరమే. యువకుడు, పార్టీలో పట్టు పెంచుకొన్న నేతగా పైకి వస్తున్న సచిన్ పైలట్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం భావించడాన్ని గెహ్లాట్ వ్యతిరేకించడమేగాక తన అనుచరులందరితో కలిసి బాహాటంగానే ప్రదర్శనకు దిగారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం వెనుక సచిన్ పైలట్ కృషి చాలాఉంది. అధిష్టానం ఆయన్నిఅప్పట్లో ఎంతగానో ప్రశంసించింది కూడా. ఆ ఎన్నికలతర్వాత సిఎం ఆయనే అని అంతా అనుకున్నారు. కానీ చివరలో జరిగిన మార్పుల్లో, మళ్లీ గెహ్లాట్‌కే సిఎం పదవి కట్టబెట్టారు. సోనియా, రాహుల్‌ల ఆశీస్సులున్నాయనే ధైర్యంతో సిఎం పదవి కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు సచిన్. గెహ్లాట్ పార్టీ అధ్యక్షుడైతే సిఎం పదవి తనకే లభించవచ్చనే ఆశఉన్న ఆయన అధిష్టానం వద్దమరో ప్రయత్నం చేసి తనవర్గం ఎమ్మెల్యేలనుకూడగట్టారు.



అశోక్ గెహ్లాట్

అయితే ఆయనకు సిఎం పదవి దక్కకుండా పావులు కదిపిన గెహ్లాట్ తనకు జోడు పదవులు ఇవ్వకపోతే, కనీసం తన వర్గీయునికే ఇవ్వాలనే ప్రతి పాదన తెచ్చారు. ఆ రెండింటికి అంగీకరించని అధిష్టానం గెహ్లాట్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసింది. అక్కడితో వివాదానికి ఫుల్‌స్టాప్ పడిఉంటే తాడు తెగేదికాదు. 108 మంది ఎమ్మెల్యేలలో 92మంది పార్టీ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని బహిష్కరించి, తాము విడిగా ఒక సమావేశం జరపడంతో వివాదం కొత్తమలుపు తిరిగి గాలివానగా మారింది. ఆ ఎమ్మెల్యేల వైఖరితో తనకు ఎలాంటిసంబంధం లేదనీ, తన జోక్యం లేదనీ తర్వాత గెహ్లాట్ ప్రకటించినా, దానిని అధిష్టానమేకాదు, సామాన్య కార్యకర్త కూడా నమ్మలేదనే అనిపించింది. ఈలోగా దిగ్విజయ్ సింగ్‌ని, మల్లికార్జున్ ఖార్గేని కూడా అధిష్టానం తెరపైకి తెచ్చింది. చివరికి పోటీలో అధిష్టానం అభ్యర్థిగా ఖార్గే మిగిలారు. పార్టీలో ప్రభావం చూపగల నేతగా దిగ్విజయ్‌కి పేరు ప్రతిష్టలుండడంతో గెహ్లాట్ కంటె దిగ్విజయ్ మేలనే అభిప్రాయం కూడా చాలా మంది నుంచి వినిపించింది. ఈ దశలో గెహ్లాట్‌ను సిఎం పదవి నుంచి కూడా తప్పించవచ్చనే ప్రచారం మొదలయింది. దానితో 'ఉన్నదీపోయె..'అన్నట్టుగా అవుతుందేమోనని భావించిన గెహ్లాట్ సోనియా వద్దకు నేరుగా వెళ్లి క్షమాపణ చెప్పారనే వార్తలు వచ్చాయి. గత గురువారం (22, సెప్టెంబరు) ఆయన సోనియాను కలిసి క్షమాపణ చెప్పారనీ, సిఎం పదవినైనా కొనసాగించమని కోరారనీ వార్తలు వినిపించాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ వేయనక్కరలేదని అధిష్టానం చెప్పడంతో తాను విరమించుకొన్నట్లుగా ఆయన పైకి ప్రకటించినా, గట్టిగానే మందలింపులకు గురయ్యారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. చెప్పినట్లు వినకపోతే క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు కూడా తీసుకోవలసివస్తుందని అధిష్టానం ఆయనను హెచ్చరించిందని కూడా తెలుస్తోంది. ఆ తర్వాతే ఆయన తాను విరమిస్తున్నట్లు ప్రకటించారనీ, సిఎం పదవినైనా నిలుపుకొనడానికి ప్రయత్నిస్తున్నారనీ తెలుస్తోంది. అయితే గెహ్లాట్ వ్యవహారంతో విసిగిపోయిన అధిష్టానం ఆయనను మార్చడానికే నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఇదంతా నిజానికి అవసరంలేని సంక్షోభం, గెహ్లాట్ వంటి విధేయుని నుంచి రావలసిన వ్యతిరేకత కాదు. అయితే తాజాసంక్షోభంలో ఆయనపై 'జి-23' గ్రూపు నేతల ప్రభావం పనిచేసి ఉండొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. గెహ్లాట్‌ను తమ గ్రూపులోకి రప్పిస్తే కాంగ్రెస్ అధిష్టానం మరింత బలహీన పడుతుందనే అభిప్రాయం వారిలో ఉండిఉండవచ్చు. కానీ చివరికి గెహ్లాట్‌కే ఎదురుదెబ్బ తగిలేట్లు చేసింది. అనవసరంగా అధ్యక్షపదవినిపోగొట్టుకున్నారు. ఉన్న సిఎంపదవికి కూడా ముప్పువచ్చేపరిస్థితి ఏర్పడింది. తన అత్యాశ తనకే నష్టం కలిగించిందని ఆయన తెలుసుకున్నారో లేదోగాని ఊహించని విధంగా అది కొందరికి ప్రయోజనం కలిగించింది. అనవసరంగా చెలరేగిన తుఫాను గెహ్లాట్‌కు లాభంచేకూర్చకపోగా, సమీకరణాలను మార్చివేసింది. కాంగ్రెస్ అధిష్టానంఇలాంటి తుఫాన్‌లను ఎన్నోఎదుర్కొన్నా, మళ్లీమళ్లీచెలరేగకుండా చూసుకోవడం ఇప్పటి పరిస్థితిలో చాలా అవసరం. ●


విశ్లేషణ

రష్యా

# పుతిన్‌కు చేటుతెస్తున్న సైనిక సమీకరణ!

**గన్ని మోహన్**

రష్యా అధ్యక్షుడు పుతిన్ పేరు ఇపుడు ప్రపంచ దేశాల్లో మారుమోగుతోంది. ఓ పక్క ఉక్రెయిన్‌పై దండయాత్రను కొనసాగించేందుకు రష్యా ప్రజల నుంచే సుమారు మిలిటరీలోకి కుటుంబానికి కనీసం ఇద్దరుచొప్పున రావాలన్న ఆదేశాలు జారీచేయడంతో ఇపుడు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రజలంతా ఇతర దేశాలకు వలసలు వెళ్లిపోకుండా 18 నుంచి 50 సంవత్సరాలలోపు వారికి పాస్‌పోర్టులు జారీ, వీసాలు జారీ చేయకూడదని, అలాగే విమాన టికెట్లను సైతం ఇవ్వవద్దంటూ పుతిన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోనే ఉన్న యువత మొత్తం భయాందోళనలకు గురవుతోంది. రష్యా మిలిటరీ ట్రూపులను 1.37 లక్షలకు పెంచడం ద్వారా ప్రజల నుంచే నేరుగా సుమారు 15 లక్షల మందిని ఇపుడు కొత్తగా సైన్యంలోకి తీసుకుని ఉక్రెయిన్‌పై దండయాత్రకు మరింతగా బలగాలను ప్రయోగించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్ పరిధిలోని నాలుగు నగరాలను స్వాధీనం చేసుకున్నామని, రష్యాలో విలీనం చేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఇకపై ఉక్రెయిన్‌పై ముప్పేటదాడికి సిద్ధం అవుతున్నారు. అందుకు ప్రస్తుతం ఉన్న మిలిటరీ బలగాలు సరిపోవనుకున్నారో ఏమోకానీ రష్యా ప్రజలనుంచే సైనికులు రావాలని పిలుపునివ్వడంతో యువత తమ భవిష్యత్తుపై ఎక్కడలేని ఆందోళనలు వెళ్లగక్కుతున్నారు. సైనిక వలంటీర్లతోపాటు శాశ్వత ప్రాతిపదికన నియామకాలు కూడా చేపట్టాలని క్రెమ్లిన్ వర్గాలు ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోని యువత టూరిస్టు వీసాలు చేజిక్కించుకుని ఇతర దేశాలకు వలసలు పోతున్నారు. మరికొందరయితే వికలాంగులుగా మారితే సైన్యంలో చేరిక నుంచి తప్పించుకోవచ్చని కాళ్లచేతులు విరగ్గొట్టుకునేందుకు కూడా సిద్ధపడుతున్నారు. ఇంకొందరయితే కావాలనే అనారోగ్యం బారినపడుతూ సైన్యంలో చేరికల నుంచి తప్పించుకుంటున్నారు. తమ దేశ అధ్యక్షుడు ఆధునిక నియంతగా వ్యవహరిస్తున్నాడని, పాలన యంత్రాంగం మెరుగుపరిచి ప్రజలకు సంక్షేమాన్ని మరింత పెంచాల్సిందిపోయి ప్రజలను పీడిస్తూ ఏకపక్ష దండయాత్రలతో ప్రజలను సైన్యంలోకి రమ్మనడం ఎంతవరకూ సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. దేశ పరిరక్షణ కోసం ఆయుధాలు చేపట్టడం మంచి సాంప్రదాయమని, పొరుగుదేశంపై దండెత్తేందుకు సైన్యంలోకి రావాలంటూ పిలుపు నివ్వడం వంటివి రష్యా పాలకుల నియంత పోకడలను స్పష్టం చేస్తున్నాయని చెపుతున్నారు. ఈ చేరికలతో రష్యా మిలిటరీ సిబ్బంది మొత్తం



పుతిన్

20,39,758 మందికి పెరుగుతారు. 11,50,628 ట్రూపులు ఉంటాయి. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం చూస్తే 19,02,758 మందివరకూ ఉన్నట్లు తేలింది. 2018 ప్రారంభంలో 10,13,628 ట్రూపులున్నట్లు అంచనా. ఉక్రెయిన్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక సైనికచర్యకు ప్రజల నుంచే వలంటీర్ సైనికులు కావాలని ముందే పిలుపు నిచ్చారు. అంతకు ముందు మిత్రదేశాలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వస్తే ఆయుధాలిస్తామని పుతిన్ ప్రకటించారు. అందుకు అనుగుణంగానే చెచెన్యా నుంచి వలంటరీ సైనికులు కొందరు సైన్యంలో చేరారు. చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అలాంటి సహకారం అందించకపోయినా పరోక్ష మద్దతును ప్రకటిస్తున్నాయి. 18 నుంచి 27 ఏళ్ల వయసున్న యువత మిలిటరీలోకి రావాలని ఆరోగ్య కారణాలపైకానీ, లేదా యూనివర్సిటీలు ఇచ్చే సర్టిఫి కేట్లతో వచ్చినవారిని మినహాయించి అందరినీ తీసు కోవాలని ఆదేశాలు జారీచేసింది. రష్యా మిలిటరీకి ఇప్పటికే నాలుగు లక్షల కాంట్రాక్టు సైనికులు ఉన్నారు. వారిలో 1.47 లక్షలమంది క్షేత్రస్థాయి సైనికులున్నారు. ఇక ఆఫీసర్లు, నాన్‌కమిషన్ అధికారులు వంటి వారితో కలిపితే కాంట్రాక్టు విభాగంలోనే 2.70 లక్షల మందికిపైగా ఉన్నట్లు అంచనా. ఇపుడు పుతిన్ జారీ చేసిన తాజా ఆదేశాలు వెలువడిన వెంటనే లక్షమందికిపైగా నూనూగు మీసాల యువత దేశం విడిచివెళ్లిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్నా ఉక్రెయిన్‌కు నాటో దేశాల మద్దతు బలంగా ఉండటంతో ఎక్కడా ఆదేశం వెనక్కి తగ్గడంలేదు. రష్యాకు ధీటుగా ఎదుర్కొంటున్నది. అయినా పుతిన్ యుద్ధం కొనసాగిం పునకే ప్రాధాన్యతనిచ్చారు. ఇందు కోసం ప్రజల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా బలవంతంగా మిలిటరీ లోకి చేర్చుకోవాలన్న ఆదేశాలు ఆదేశ ప్రజలకు పుతిన్‌పై ఏవగింపును పెంచుతున్నాయి. ఈ సైనిక సమీకరణపై ఆందోళనలకు దిగినవారిని అక్కడికక్కడే అరెస్టులు చేసి నిర్బంధంలో ఉంచుతున్నారు. రైతులను కూడా సైన్యంలోకి తీసుకోవడంవల్ల ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణుల అంచనా. రైతుల కుటుంబాల నుంచి సైతం సైన్యంలోకి రావాల్సిందేనని వారికి నోటీసులు పంపిస్తున్నారు. పుతిన్ నాజీ నిర్ణయాల వల్ల దేశం నుంచి ఇప్పటివరకూ లక్షమందికిపైగా యువత ఇతర దేశాలకు వెళ్లిపోయారు. అత్యధిక మంది యువత అయితే కాళ్లు, చేతులు విరగ్గొట్టుకుని మరీ కొందరు కావాలని దివ్యాంగులుగా మారి సైన్యంలో చేరడం నుంచి తప్పించుకుంటున్నారు. ఏదిఏమైనా పుతిన్ బలవంతపు సైనిక సమీకరణ ఆదేశాలు ఇపుడు ఆ దేశ ప్రజల్లోనే పుతిన్‌పట్ల తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయి. అయినా కూడా పుతిన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. ఉక్రెయిన్‌ను మొత్తం రష్యాలో విలీనం చేసుకోవడం ద్వారా పాత సోవియట్ రష్యా కూటమిని పునరుద్ధరించాలన్న దృఢసంకల్పం స్పష్టం అవుతున్నదని పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. ఇపుడు పుతిన్ వైఖరిపై నాటో దేశాలు ఏవిధంగా స్పందిస్తాయన్నదే అంతుబట్టకుండా ఉంది. ●

# సత్యం, అహింసలే సమసమాజ సూత్రాలు

**పీలి కృష్ణ**

సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి అన్నట్లు కొంత మంది ఇంటిపేరో, ఊరికొక్క వీధిపేరో కాదు గాంధీ, కరెన్సీ నోట్లమీద, నడిరోడ్డు మీద మనం చూస్తున్న బొమ్మ అంతకన్నా కాదు. భరతమాత తలరాతను మార్చిన విధాత గాంధీ. తరతరాల యమయాతన తీర్చిన వరదాత గాంధీ అన్నట్లుగా తను బతికిన తీరు చూస్తే 'కర్మయోగమే జన్మంతా.. ధర్మక్షేత్రమే బతుకంత అనే విషయం అర్థమవుతుంది. సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమర దారిని చూపిన క్రాంతి! తూర్పు తెల్లారని నడిరాత్రికి స్వేచ్ఛా బాణుడి ప్రభాతకాంతి గాంధీ. పదవులు కోరని పావని మూర్తి. హృదయాలేలిన చక్రవర్తి. ఇలా గాంధీ గురించి ఎంత చెప్పినా తక్కువే. యావత్ భారతాన్ని ఏకధాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించడంలో గాంధీ కీలకపాత్ర పోషించి దేశంపై చెరగని ముద్ర వేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి, ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేశారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2వ తేదీని ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. అంటే ఆ మహాత్ముడు చేసిన సేవలు, త్యాగాలు ఎంత గొప్పవో మనకు అర్థమవుతుంది. ఇది మనదేశ ప్రజలకు చాలా గర్వకారణం. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో మొదటి వరుసలో నిలిచే మహానుభావుడు. ఈ ప్రపంచానికి సత్యాగ్రహం, అహింస అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహానుభావుడు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని గాంధీ జీవితాన్ని విడదీసి చూడలేం. తెలంగాణ సాయుధ పోరాటాన్ని చూసినా, షేక్ అబ్దుల్లా నాయకత్వంలో కశ్మీర్ ప్రజల పోరాటాన్ని చూసినా ఆనాటి దేశంలో తలెత్తిన అనేక జమీందారీ వ్యతిరేక పోరాటాలు చూసినా, మొత్తంగా బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలను చూసినా హింసనే కనిపిస్తుంది. కానీ శాంతియుతంగా పోరాడటంతోనే ఉద్యమం సామాన్య జనంలో విస్తరిస్తుంది. అనంతరం పదులు, వందలు, వేలు, లక్షల్లో మందిపాల్గొంటారు అనేది గాంధీ బలంగా నమ్మి అహింస మార్గంలో ప్రాణనష్టం జరగదు. ఇది అద్భుతమైన ఆయుధం అని చెప్పిన మహనీయుడు. గుజరాత్‌లోని పోరుబందర్‌లో 1869 అక్టోబరు 2న జన్మించాడు. తండ్రి కరంచంద్ గాంధీ, తల్లి పుత్లీబాయి. ఆచార వ్యవహారాలు పాటించే సంప్రదాయ కుటుంబంలో పుట్టారు గాంధీ. చిన్నతనం నుంచి అబద్ధాలు చెప్పడానికి ఇష్టపడేవాడు కాదు. పెళ్లి అంటే ఏంటో పెద్దగా తెలియని వయసులోనే గాంధీకి కస్తూర్బాయితో వివాహమైంది. చదువులో గాంధీ సాదాసీదా విద్యార్థి. మొదటగా పోరబందర్‌లోను, తర్వాత రాజ్‌కోట్‌లో ఆయన విద్యాభ్యాసం సాగింది. 19ఏళ్ల వయసులో గాంధీకి న్యాయశాస్త్ర విద్య అభ్యసించాలనే పట్టుదల కలిగింది. వెంటనే ఇండియా నుంచి ఇంగ్లాండ్‌కు వెళ్లి తన విద్యను కొనసాగించాడు. బ్రిటన్ వెళ్లేటప్పుడు తల్లికి ఓ మాట ఇచ్చారు గాంధీ. ఎట్టి పరిస్థితుల్లోను తాను మందు తాగనని, మాంసం ముట్టనని, అమ్మాయిలకు దూరంగా ఉంటానన్నదే ఆ ప్రతీన. 1891లో న్యాయవాద విద్యలో పట్టభద్రుడై గాంధీ తిరిగి భారత్‌కు వచ్చాడు. ముంబై రాజ్‌కోట్‌లో న్యాయవాద వృత్తి కొన్నేళ్లు చేసి అది ఇష్టంలేక 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఓ కంపెనీలో పనిచేసేందుకు ఆయన అక్కడకు వెళ్లాడు. ఏడాది కాంట్రాక్టు మీద వెళ్లిన ఆయన ఏకంగా 21ఏళ్లపాటు అక్కడే గడిపాడు. తెల్లవాడు కానందువల్ల గాంధీ అక్కడ అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. రైలుబండి మొదటి తరగతి నుంచి బయటకు గెంటారు తెల్లవారు. హోటళ్లకు రానివ్వలేదు. జాతి వివక్షను ఎదిరించి పోరాడటానికి మార్గం చూపింది. అస్పృశ్యత, కులవివక్ష, మత విద్వేషాలకు ఆయన ఎదురు నిలిచిపోరాడాడు. అనంతరం 1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ సంఘటన గాంధీని బాగా కలచి వేసింది. ఈ దారుణ మారణకాండలో జనరల్ డయ్యర్ 400 మంది పౌరులను పొట్టన పెట్టుకున్నారు. సత్యాగ్రహం, అహింసా అనే మార్గాలు వద్దంటూ అనేక మంది గాంధీ విధానాలకు ఎదురుతిరిగింది అప్పుడే. అయినా వెనక్కు తగ్గలేదు. తాను ఆచరించిన మార్గాల ద్వారానే స్వరాజ్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మి పిలుపునిచ్చేవాడు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడిగా



నేడు మహాత్మాగాంధీ జయంతి


*గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగా ప్రాధాన్యత ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాం తాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం.*

గాంధీ ఎన్నికయ్యారు. 1934లో గాంధీపై మూడుసార్లు హత్య ప్రయత్నాలు జరిగాయి. అహింసా పద్ధతిని పాటిస్తూ దేశానికి స్వాతంత్ర్యం రాకుండా గాంధీ అడ్డుకుంటున్నారనేది అతివాదుల మాట. వారికి విప్లవ కారుల సాయంఅందింది. అయినా అహింసా పద్ధతిని వీడలేదు మహాత్ముడు. 1933 మే 8 నుంచి 21 రోజుల పాటు నిరహారదీక్ష చేశారు గాంధీజీ. 1983లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాష్ చంద్రబోస్‌తో గాంధీకి తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డాయి. బోస్‌కు అహింసా పద్ధతి నచ్చలేదని గాంధీ భావన. మరోసారి బోస్ కంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నకవడాన్ని గాంధీ జీర్ణించుకోలేకపోయారనే వాదనుంది. తర్వాత వచ్చిన పరిణామాలతో బోస్ కాంగ్రెస్‌కు దూరమయ్యారు. విదేశీ వస్తువుల బహిష్కరణ, నూలు వాడడం, ఖద్దరు ధరించడం, బ్రిటిష్ విద్య, వారి సత్కారాలను తిరస్కరించడం, ప్రజలెవరు పన్నులు కట్ట వద్దనీ గాంధీ పిలుపునిచ్చారు. ఈ ఫలితంగా ఉద్యమంలో క్రమ శిక్షణ పెరిగింది. మహిళాలోకం కొంగు బిగించింది. వాడవాడలా ఉవ్వెత్తున నినదించింది. మరోవైపు సహాయ నిరాకరణ ఉద్యమం పతాకస్థాయికి చేరుకుంది. 1942లో వచ్చిన క్విట్ ఇండియా ఉద్యమం ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. దేశవ్యాప్తంగా ఊరేగింపులు, అరెస్టులు, ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఫలితంగా 1942ఆగస్టు9న గాంధీతోపాటు కాంగ్రెస్‌కార్యవర్గం అరెస్టు అయ్యారు. గాంధీ రెండేళ్ల పాటు పూణె జైలులో గడిపారు. గాంధీ ఆరోగ్యం బాగా దెబ్బతిన్నంది. అనారోగ్య కారణంగా మహాత్మను 1944లో విడుదల చేశారు. ఆయనతోపాటు లక్షకు పైగా ఉద్యమకారులు బయటకువచ్చారు. భారత్‌కు స్వాతంత్ర్యం వస్తుందని బలంగా భావించారు ప్రజలు. 1946లో వచ్చిన బ్రిటిష్ కేబినెట్ మిషన్ ఏ ప్రాతిపదికన దేశం ఇవ్వాలని అడిగింది. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించడాన్ని గాంధీ ఒప్పుకోలేదు. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధానమంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ, ముస్లింల మధ్య మరింత చిచ్చు రాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. దేశ విభజనో, అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపునివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. గత్యంతరం లేక దేశ విభజనకు గాంధీ ఒప్పుకున్నారు. భారత్ ముక్కలవడం గాంధీని కుంగదీసింది. 1947 ఆగస్టు 15న దేశమంతా సంబరాలు జరుపుకుంటుంటే గాంధీ మాత్రం కలకత్తాలోని ఒక హరిజన వాడను శుభ్రంచేస్తూ గడిపినాడు. ఇక గాంధీ హత్యకు దారితీసింది హిందు, ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదనుంది. విభజన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఇవ్వా ల్సిన 55 కోట్ల రూపాయలను ఆ దేశానికి ఇచ్చేందుకు భారత ప్రభుత్వం నిరాకరించింది. దీన్నివ్యతిరేకించారు గాంధీ. అంతటితో ఊరుకోలేదు. మతహింస ఆపాలని, పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి దిగారాయన. ఎవరెన్ని చెప్పినా మానలేదు. చివరకు ప్రభుత్వం దిగొచ్చి పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. ఈ మొత్తం వ్యవహారంలో గాంధీపట్ల కొందరికి ద్వేషం పెరిగింది. గాంధీ పాకిస్థాన్‌కు ముఖ్యంగా ముస్లింలకు వత్తాసు పలుకుతున్నారని భావించారు. ఇదే పరిస్థితి ఇకముందు కొనసాగితే భారత దేశానికే ప్రమాదమనేంతగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారమే గాంధీ హత్యకుకారణం అయింది. 1949జనవరి 30న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. ఆ రోజు సాయంత్రం ఢిల్లీలోబిర్లానివాసం వద్దప్రార్థనా మందిరానికి వెళ్తుండగా ఆయన్ని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. జగత్తును ప్రభావితం చేసిన ఓ మహాప్రాణం 'హే రామ్' అంటూ అలా అనంత వాయువుల్లో కలిసిపోయింది. గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడుప్రపంచవ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలోఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగాప్రాధాన్యత ఉందోఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరంఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం. ●

తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## శ్రీ పీఠంలో గాయత్రీ దేవి అవతారంలో శ్రీ ఐశ్వర్యాంబిక అమ్మవారు



కాకినాడ రూరల్,అక్టోబర్1(ప్రభాతవార్త) రూరల్ మండలం రమణయ్యపేట శ్రీ పీఠంలో శరన్నవరాత్రి మహోత్సవాల లో భాగంగా 6 రోజు అమ్మవారు గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుండి పెద్ద ఎత్తున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు కుంకుమ పూజ లో పాల్గొన్నారు. శ్రీ పీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానంద స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషన చేశారు. ఉదయం శత చండీ యాగం సాయంత్రం శాంతికర కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు ఉదయం 7 గంటల నుండి విద్యార్థులకు సరస్వతీ పూజా కార్యక్రమం జరగనున్నది.

## రూ 2కోట్ల10లక్షలతో మహాలక్ష్మీ గా వాసవిమాత



అమలాపురం,అక్టోబరు1,ప్రభాతవార్త : దేవీనవరాత్రుల సందర్భంగా అమలాపురం మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని రెండు కోట్ల పదిలక్షల రూపాయల నోట్లతో అలంకరించారు. ఉత్సవాలలో బాగంగా స్థిరవారంశ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. గర్భాలయం, అంతరాలయం, ముఖమండపములలో 2 కోట్ల10లక్షల కొత్తకరెన్సీ నోట్లుతో అలకరింపబడగా ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 10 గంటలవరకు భక్తులకు దర్శనమిచ్చారు. అదికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఉత్సవకమిటి ఆద్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## మహిళా సాధికారతను చేసి చూపించిన ముఖ్యమంత్రి జగన్..

### ఘనంగా దసరా మహిళా సాధికార ఉత్సవం..



రాజమహేంద్రవరం, అక్టోబర్ 01, ( ప్రభాతవార్త బ్యూరో): :మహిళా సాధికారతను కేవలం మాటలతో కాకుండా ప్రభుత్వపరంగా అన్ని విధాల అమలుచేసి చూపించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మంత్రులు కొనియాడారు. మహేంద్రవరంలో దసరా మహిళా సాధికార ఉత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం ఆర్ట్స్ కళాశాల నుంచి సుబ్రహ్మణ్యం మైదానం వరకు మహిళా బైక్ ర్యాలీ,గుర్రపు స్వారీ నిర్వహించారు. ఎంపి మార్గని భరత్ రామ్ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. సుబ్రహ్మణ్యం మైదానంలో సంస్కృతిక ప్రదర్శనలను జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర పౌరసంబంధాలు, బీ సీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పరిశీలించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మంత్రులు ఆర్ కె. రోజా, తానేటి వనిత, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, రుడా చైర్ పర్సన్ ఎమ్. షర్మిలరెడ్డి, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యం మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా ఉత్పత్తుల స్టాల్స్, రక్షణ 'దిశ ' ప్రచార స్టాల్ పై ఎగ్జిబిషన్ చూసిన ప్రతినిధులు. అనంతరం కరాటే, కొళాటం, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు రాజమహేంద్రవరం వీదులన్నీ మహిళలతో, విద్యార్థిని లతో అత్యంత కోలాహలం తో నిండిపోయాయి.

**సాధికారత దిశగా అడుగులు వేసేలా వేసిన జగన్...**

రాష్ట్రంలో మహిళలను శక్తి స్వరూపిణి గా, సాధికారత దిశగా అడుగులు వేసేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దే అని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మహిళా సాధికారిత కు కొత్త కోణం జగనన్న ఆవిష్కరించడం జరిగిందన్నారు. అన్నీ సంక్షేమ పథకాలను మహిళల పేరునే అమలు చేయడం జరుగుతోందన్నారు. ఆర్థికంగా మహిళలకు చేయూతను ఇవ్వడం ద్వారా నేడు డ్వాక్రా అక్క చెళ్ళమ్మలను సాధికారత దిశగా అడుగులు వేసేలా చేశారన్నారు మంత్రి వనిత. మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ గోదావరి నడివడ్డున దసరా మహిళా సాధికారత ఉత్సవాల్లో మహిళా నారీ మణులు బైక్ ర్యాలీ జరుపుకోవడం ఎంతో సంతోషం గా ఉందన్నారు. మహిళా సాధికారత గురించి గొప్పగా మాట్లాడేవారే తప్ప ఆచరణలో ఎవ్వరు పెట్టలేదన్నారు. నేడు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మొహనన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బి సీ, మైనారిటీ లకు 50 శాతం పదవులను అందించారని, 83 శాతం మహిళలు పేరునే సంక్షేమ పథకాలను అందించి వారికి ఆర్థిక చేయూతను అందించారని తెలిపారు. దసరా మహిళా సాధికార ఉత్సవంలో పాల్గొన్నా జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కు పెద్దపీట వేసిందని, దిశ చట్టాన్ని అమలు చేసి పోకిరి అకతాయిలను కంట్రోల్ చేసామన్నారు. మహిళా సాధికారిత కొరకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అన్నిరంగాల్లో రాజకీయంగా, సామాజిక, ఆర్థిక సాధకారత పరంగా అండగా నిలి చింది ఈ ప్రభుత్వం అన్నారు మంత్రి వేణు. స్థానిక సంస్థల రాజకీయ పదవుల్లో , కార్పొరేషన్ పదవుల్లో, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల్లో 50 శాతం రిజెర్వేషన్ కల్పించిందని, రాష్ట్రంలో మహిళలకు ఇస్తున్న గుర్తింపు నేపథ్యంలో మహిళా శక్తిని చాటెందుకు నేడు దసరా మహిళా సాధికారత ఉత్సవాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశీస్సులు తో ప్రారభించాని తెలిపారు. చైతన్యానికి పునాది గా మహిళా శక్తికి నిదర్శనంగా నిలిచేలా దసరా మహిళ సాధికారత వేడుకలను నిర్వహించు కుంటున్నామని, వేదం కాలం నుంచి నేటి వరకు స్త్రీ శక్తీ వంతురాలని స్పష్టం చేశారు. నవరాత్రుల్లో 9 రోజులు శక్తి, విద్యా, ధాన్య, లక్ష్మి అనే తొమ్మిది రూపాల్లో మనలను జగన్మాత అలరిస్తోందిని, మహిళలు కు రక్షణగా జగతి లో సగం, అన్నింటా సగం నినాదం తో నేడు మహిళా కమిషన్ చైర్ పర్సన్, నా సోదరి వాసిరెడ్డి పద్మ చేసిన ఈ ప్రయత్నం సమాజానికి ఏంతో తోడ్పాటు నందిస్తుంది ఆవిష్కరించడం జరిగిందన్నారు. అన్నీ సంక్షేమ పథకాలను మహిళల పేరునే అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కొండలు కొల్లగొడతారు...
# ఖజానా దోచేస్తారు

- నిబంధనలు గాలికి వదిలేస్తారు
- ఏ శాఖాధికారులు పట్టించుకోరు
- చివరకు నివేదికకు ఆదేశించిన జిల్లా కలెక్టర్
- మల్లగుల్లాలు పడుతున్న క్వారీ ఓనర్స్







ప్రభాతవార్త ౧- రౌతులపూడి : ప్రకృతి రమణీయతకు సహజ వనరులు నిలువుట అడ్డంగా దర్శనమిస్తాయి. అటువంటి సహజ వనరులు అక్రమార్కులనుండి కనుమరుగవుతున్నాయి. ఏ దశలోనూ అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా వ్యాపారాలు సాగించేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు గోరంతయితే కొండంతా దొలిచేస్తున్నారు. పైగా రోడ్డు మెటల్ గా పేర్కొంటూ అనుమతి లేని బండరాళ్లను రవాణా చేస్తున్నారు. ఇటు ఎల్ అండ్ టి కంపెనీఅనకాపల్లి జిల్లా,ఎలమంచిలి మండలం, రాంబిల్లిలో పొందిన ప్రాజెక్టుకు, అరబిందో కంపెనీ ద్వారా కాకినాడ సెజ్ కు బండరాళ్లు తరలిస్తున్నారు. ఈ బండరాళ్లు రవాణా ఏ శాఖాధికారులు పరిశీలించిన దాఖలాలు లేవు. మండలంలో చిన మల్లాపురం సర్వేనెంబర్ 1, ములగపూడి సర్వే నెంబర్ 1, తిరుపతమ్మ పేట సర్వేనెంబర్ 90, ఉప్పం పాలెం సర్వేనెంబర్ 261,ఎస్. పైడిపాల సర్వే నెంబర్ 15, జల్దాం సర్వే నెంబర్ 44, రాఘవ పట్నం సర్వేనెంబర్ 158 లో నల్లరాతి కొండలు ఉన్నాయి. ఈ కొండల్లో సుమారు రెండు దశాబ్దాలు పైగా క్వారీలు జరుగుతున్నాయి. స్థానికులు కంటే స్థానికేతర్లు ఈ కొండలపై కన్నేశారు. అడపా దడపా విస్తీర్ణాలు దరఖాస్తులో చూపించి యదేచ్ఛగా కొండలు కొల్లగొట్టి ఖజానా దోచేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించే రాయల్టీ విషయంలో నాన్ వర్కింగ్ గా పేర్కొని ఎగనామం పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాయల్టీ చెల్లింపు తో పాటు ట్రాన్స్పోర్ట్ వేబిల్లులు చెల్లింపు దేవుడు కెరుక. అంతా రఫ్ కాగితం గానే కోట్ల రూపాయలు వ్యాపారాలు సాగించేస్తున్నారు.

**కానరాని పర్యావరణ అనుమతులు:**

మండలంలోని ఏడు గ్రామాల పరిధిలో ఉన్న వర్కింగ్, నాన్ వర్కింగ్ గా ఉన్న 32 క్వారీల్లో క్వారీ లీజు ఐడి నెంబర్ 411170574 పర్యావరణ అనుమతి పొందినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. వర్కింగ్, నాన్ వర్కింగ్ గా ఉన్న క్వారీలు క్షేత్రస్థాయిలో అనధికారికంగా కొనసాగిపోతున్నాయి.

**కానరాని కార్మిక చట్టం:**

నల్ల రాయి క్వారీలో పనిచేసే కార్మికులకు ఏ విధమైన భీమా భరోసా కనపడదు. పైగా ఎటువంటి భద్రత చర్యలు ఉండవు. దుమ్ము ధూళి నుండి కాపాడుకోవడానికి రక్షణకవసాలు ఉండవు.

**బ్లాస్టింగ్ లో నిబంధనలు ఉండవు :**

నల్ల రాయి బ్లాస్టింగ్ లో నిబంధన గాలికి వదిలేశారు. బ్లాస్టింగ్ నైపుణ్యం పొందిన వ్యక్తితో బ్లాస్టింగ్ చేయాలి. ఈ ప్రాంతంలో వారు ఎవరూ లేరు. క్వారీలో పనిచేసే కార్మికుడితో బ్లాస్టింగ్ చేయిస్తారు. ఏ ప్రమాదం జరిగిన పట్టనట్టు వ్యవహరిస్తారు. బ్లాస్టింగ్కు వాడే జి లైటన్ స్టిక్స్ రసాయనాలు విషయంలో తనిఖీలు ఉండవు. ఎంత విస్తీర్ణం చేస్తారనేది ముందుగా సమాచారం ఉండదు. కొండలు, గ్రామాలు దద్దరిలేలా బ్లాస్టింగ్ జరుగుతుంది.

**బండరాళ్ల తరలింపులో ప్రమాదాలు జోరు:**

నల్లరాయి బండలు తరలింపులో ఎక్కడికక్కడే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పరిమితికి మించి లోడ్ రవాణా జరుగుతుంది. రోడ్లపై బండ రాళ్లు జారుతున్నాయి. రోడ్లు ధ్వంసం అయ్యాయి. లారీలు బోల్తా పడుతున్నాయి. గత నెలలో నలుగురికి ప్రమాదం జర్గా ఒకరు మరణించారు. ఈ లారీల రవాణాన్ని అదుపుచేయాలని ఆందోళనలు జరిగాయి. అయినప్పటికీ ప్రమాదాల పట్ల పట్టించుకున్న అధికారులు లేరని పలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నివేదికకు కలెక్టర్ ఆదేశాలు :**


ఈ మండలంలో జరుగుతున్న క్వారీలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని గత నెల 21న పర్యటనలో కలెక్టర్ కృత్తికా సుక్లా రెవెన్యూ, మైనింగ్ అధికారులను ఆదేశించారు. దీంతో క్వారీ యజమానులు తమ అక్రమాలు ఎక్కడ బయటపడతాయని మల్ల గుల్లాలు పడుతున్నారు. అయితే క్వారీల అక్రమాలు బయట పెడతారా? ప్రభుత్వ పెద్దలకు లొంగుతారా అనేది వేసి చూడాల్సిందే అని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు.

తాసిల్దారు వివరణ :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్వారీల పై విచారణ జరుగుతుందని తాసిల్దార్ ఎల్ శివకుమార్ తెలిపారు. రికార్డులుగా ఉన్న 23 క్వారీల అనుమతులను పరిశీలిస్తున్నామన్నారు. ఇవి కాకుండా ఆయా సర్వే నెంబర్లలో అనధికారకంగా జరుగుతున్న క్వారీలను గుర్తించి నివేదికను కలెక్టర్కు అందజేస్తామన్నారు.

## కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ కు నోటీసులు..

కాకినాడ సిటీ, అక్టోబర్ 1,( ప్రభాతవార్త): బయో మెడికల్ వ్యర్థాల ద్వారా అమాయక పారిశుధ్య కార్మికులకు ప్రమాదం తలెత్తే పరిస్థితిపై శనివారం "వార్త" దిన పత్రికలో ప్రచురితమైన వార్త సంచలనం సృష్టించింది. జిల్లా పంచాయతీ ఇన్చార్జ్ అధికారిణి అడపా వెంకటలక్ష్మి, రమణయ్యపేట పంచాయతీ కార్యదర్శి డి వెంకటరమణ స్పందించారు. ట్రస్ట్ హాస్పిటల్ నుంచి చెత్తను సేకరించే సమయంలో చెత్తతో పాటు మెడికల్ వ్యర్థాలు వస్తున్నాయనీ డంపింగ్ యార్డు నందు గుర్తించామని కార్యదర్శి రమణ పేర్కొన్నారు.ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు హాస్పిటల్ యాజమాన్యంకు నోటీసులు జారీ చేసామని, వ్యర్థాల సేకరణలో అలసత్వం వహించిన శానిటరీ అధికారి రవికు షోకాజ్ నోటీసు జారీ చేసామని వెల్లడించారు. తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హాస్పిటల్ పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# ఘనంగా మీసాలవెంకన్న కళ్యాణోత్సవం తరలివచ్చిన భక్తజనం



యానాం అక్టోబర్ 1,ప్రభాత వార్త: యానాం నియోజకవర్గం మీసాల వెంకన్నగా ప్రసిద్ధి గాంచిన యానాం వెంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవం శనివారం ఘనంగా జరిగింది. వెంకటేశ్వర దేవస్థాన ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో స్తానిక ఆలయంలో నిర్వహిస్తున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంను యానాం వాసవి కణ్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ద్వారా ఘనంగా జరిపించారు. ప్రముఖ వేదపండితులు వాడపల్లి గోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, రుత్వికలు స్వామివారి కళ్యాణంను గోవిందనామస్మరణల మధ్య కన్నులపండువుగా జరిపించారు. యానాం ప్రాంతీయ పరిపాలనాధికిరి అమన్ శర్మ, ఎస్పీ బాలచంద్రన్ తదితరులు కళ్యాణంలో పాల్గొని పూజలు చేశారు. తరలివచ్చిన భక్తులు కళ్యాణంను ఆధ్యంతం తిలకించారు. కళ్యాణం సందర్భంగా బాలాలయంలోని స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు.ముందు గా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దేవస్థాన కమిటీ ప్రతినిధులు, సంఘం ప్రతినిధులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# దుర్గా మీనాక్షి ఆలయంలో లలితా సహస్రనామం పారాయణం




శంఖవరం అక్టోబర్ 1 ప్రభాతవార్త : కోరిన కోర్కెలు తీర్చి భక్తులపాలిటీ కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఆలయంలో సాయంత్రం లలితా సహస్రనామం పారాయణం గావించారు అమ్మవారు లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు మహెూత్సవాలు పరిష్కరించుకొని అన్నవరం గ్రామానికి చెందిన అన్నవరం లలిత మహిళ మండలి సభ్యులు దేవులపల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో లలితా సహస్రనామం పారాయణం లలిత స్తోత్రం పారాయణం చేపట్టారు అనంతరం మహిళా మండలి ఆలపించిన భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి అమ్మవారు ఆశీస్సులతో శరన్నవరాత్రి మహెూత్సవాల్లో ప్రతి ఏడాది లలితా పారాయణం చేపడుతున్నామని సభ్యులు తెలిపారు ఆలయ పురోహితులు సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ శరన్నవరాత్రి మహెూత్సవాల్లో అత్యంత ముఖ్యమైన మూల నక్షత్రం అమ్మవారి సరస్వతి దేవి అలంకారం పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం ఆలయ ఆవరణలో సరస్వతి పూజ చేపడతామని పిల్లలు పుస్తకాలు తెచ్చుకోవాలని ఆయన కోరారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి నీ దర్శించుకున్నారు

# విజయవాడదుర్గాఅమ్మవారి దర్శనానికి కాలినడకన బయలుదేరినభవానీలు



కోరుకొండ అక్టోబర్ 1 (ప్రభాతవార్త) కోరుకొండ మండలంలోపలు గ్రామాల నుండి విజయవాడ దుర్గ అమ్మవారినిదర్శించుకోవడానికి భవానిమాలలు ధరించినభక్తులు గుంపులు గుంపులుగా కాలినడకన శనివారంపయనమైబయలుదేరారు. ఆయా గ్రామాలలో నెలకొల్పిన వారి పీఠాలలో పూజలునిర్వహించిన అనంతరం కాలినడకనశ్రీరంగపట్నం, గరగలంపాలెం, బుల్లెద్దు పాలెం, గాదరాడ, నరసాపురం,పలుగ్రామాల నుండి భవానీలు ఆ దేవీపై భారం పెట్టి కాలినడకన బయలుదేరి పయనం సాగించారు. వీరిలోచిన్న వయస్సు కలిగిన భవానీలుకూడా ప్రయాణానికి సిద్ధపడ్డారు.

# విరబూసిన బ్రహ్మకమలాలు




యు కొత్తపల్లి ప్రభాత వార్త: కొత్తపల్లి మండలంలో మూడు చోట్ల బ్రహ్మకమలాలు విరబూశాయి.ఉప్పాడకు చెందిన వెంకట రమణ అనే భవన నిర్మాణ కార్మికుడు ఇంటిలో గత ఏడాది ఒక బ్రహ్మ కమలం మొక్కను నాటారు. అది శుక్రవారం అర్థరాత్రి సమయంలో మూడు పువ్వులు పూసింది.దానితో చుట్టుపక్కల వారు బ్రహ్మ కమలాలని చూడటానికి రావడంతో వెంకట రమణ ఇల్లు సందడిగా మారింది. అలాగే ఉప్పాడ సచివాలయంలో వాలంటీర్ గా పనిచేస్తున్న మధు ఇంటిలో కూడా బ్రహ్మ కమలాలు విరబూసాయి.అదేవిధంగా కొత్తపల్లికి చెందిన జోకా రాంబాబు ఇంటిలో బ్రహ్మకమలాలు ఇటీవల కాలంలో రెండుసార్లు విరబూశాయి.రాంబాబు ఇంటి వద్ద బ్రహ్మకమలాలతో సందడి నెలకొంది.శరన్నవరాత్రులలో బ్రహ్మకమలాలు మూడు చోట్ల ఒకేసారి వికసించడంతో ఆగ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# సరస్వతిదేవిగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి



అంబాజీపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రుల మహెూత్సవంలో భాగంగా అంబాజీపేట శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీ సరస్వతిదేవిగా భక్తులకు శనివారం దర్శనమిచ్చారు. స్థానిక వాసవీ వైశ్య సంఘం ఆద్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు చంద్రమౌళి ధనుష్ శర్మ సరస్వతి దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో సుమారు 200 మంది చిన్నారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీగా అన్న సమారాధన చేపట్టారు. మాచవరం శ్రీ ఇటికాలమ్మ, మహాలక్ష్మి అమ్మవారి ఆలయంవద్ద, అంబాజీపేట పశువుల మార్కెట్లోను సరస్వతిదేవి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రసాదాలు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే పెద్దవీధిలో ఉన్న శ్రీ విజయ బేతాళ స్వామి ఆలయంలో విజయ భేతాళు డికి, మాచవరం పక్షుల రావిచెట్టు వద్ద శ్రీరామ్ నగర్ లోను దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

# ఘనంగా బాలయోగి జయంతి



అమలాపురం,అక్టోబరు1,ప్రభాతవార్త : దివంగత లోక్‌సభ మాజీ స్పీకర్ జియంసి బాలయోగి 71 వ జయంతిని పురష్కరించుకుని అమలాపురంలోని బాలయోగి ఘాట్ నందు ఘనంగా నివాళులర్పిఃచారు. బాలయోగి తనయుడు, పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ హరీష్ మాధర్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బాలయోగి కోనసీమకే ముద్దుబిడ్డ కాదని తెలుగు వారందరికీ ముద్దుబిడ్డ అని తెలిపారు.కోనసీమ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని,సభాపతిగా విశిష్ట సేవలు అందించారని సభకే వన్నె తెచ్చారని అన్నారు.ఎదుర్లంక - యానాం బ్రిడ్జి కొరకు ప్రత్యేక శ్రద్ధచూపి పట్టుదలతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారని అన్నారు.నాలుగు అంచెల రహదారి అమలాపురం పార్లమెంటు మీదుగా వెళ్ళడానికి కూడా బాలయోగే కారణమని అన్నారు.తద్వారానే కోనసీమ అభివృద్ధి చెందిందని తెలిపారు.ఆయన వారసుడైన హరీష్ భవిష్యత్తులో మంచి పదవులు చేపట్టి తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని కోరుకుంటున్నానని ఆయన ఆకాంక్షించారు. రాజకీయాలలోకి వస్తున్న యువత అంతా బాలయోగి స్పూర్తిగా తీసుకోవాలని సూచించారు.అలాగే రోజులో ఒకపూట అయినా పేదల ఆకలి తీర్చేందుకు అమలాపురం పట్టణంలో ముమ్మిడివరం గేటు సమీపంలో (హుందయ్ షోరూమ్,మసీదు ప్రక్కన) కోనసీమ అభివృద్ధి ప్రధాత,తన తండ్రి దివంగత జియంసి బాలయోగి జయంతి నాడు అన్న క్యాంటీన్ ప్రారంభించినట్లు జియం హరీష్ బాలయోగి తెలిపారు.ఈ కేంటీన్ ప్రారంబోత్సవం సందర్భంగా నేతలు అందరికీ వడ్డించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టి పార్లమెంట్ అధ్యక్షులు రెడ్డి అనంతకుమారి,మాజీ ఎంఎల్సీరెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందం, అయితాబత్తుల ఆనందరావు,చిల్లా జగదీశ్వరి,నేతలు తిక్కిరెడ్డి నేతాజీ,ఆదిరెడ్డి వాసు,మెట్ల రమణబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మీ,అల్లాడ సోంబాబు ,బొర్రా చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ అభివృద్ధి ప్రధాత 'బాలయోగి'..



అంబాజీపేట, అక్టోబరు 01, ప్రభాతవార్త : కోనసీమ అభివృద్ధి ప్రధాత జి.ఎం.సీ. బాలయోగికి అంబాజీపేట టీడీపీ మండలశాఖ ఘన నివాళులర్పించింది. బాలయోగి 71వ జయంతిని మండలంలో శనివారం నిర్వహించారు. టీడీపీ మండలశాఖ అదక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణిల అద్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న దివంగత నేత, దివంగత లోక్ సభ స్పీకర్ బాలయోగి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అలాగే పుల్లేటికుర్రులో ఉన్న బాలయోగి విగ్రహానికి గ్రామశాఖ అద్యక్షుడు, ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, సర్పంచి జల్లి బాలరాజు, మాజీ ఎంపీపీ దాసరి వీర వెంకట సత్యనారాయణలు పూలమాలలను వేసి నివాళు లర్పించారు. కోనసీమ అభివృద్ధికి బాలయోగి చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కోనసీమ పేరును దేశ వ్యాప్తంగా పరిచయం చేసిన వ్యక్తి బాలయోగేనన్నారు. అభివృద్ధికి మారు పేరుగా నిలిసిన బాలయోగి లేని లోటు పూడ్చలేనిదన్నారు. కోనసీమలోని మారుమూల ప్రాంతంలో పుట్టిన బాలయోగి టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పిలుపునందుకుని న్యాయవాద వృత్తిని వదులుకుని రాజకీయ ఆరంగేట్రం చేసారన్నారు. తొలిసారిగా జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని చేపట్టి అంచెలంచెలుగా ఎమ్మెల్యే, మంత్రిగా పదవులు చేపట్టి దేశ అత్యున్నత పదవి లోకసభ స్పీకర్ గా ఎదిగారన్నారు. కోనసీమ చిత్రపటంను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేసిన వ్యక్తి బాలయోగేనన్నారు. అలాగే మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, కార్యదర్శి జి.జి..వి.కె.కుమార్ లు బాలయోగి విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య స్వయంగా సమకూర్చిన దుప్పట్లు, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగాబత్తుల వెంకట సుబ్బారావు సమకూర్చిన చీరలను నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరిగెల బలరామమూర్తి, చిన్నం బాల విజయరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, రవణ%శీ% రాము, గంగుమళ్ళ వీరభద్రరావు, వక్కలంక బుల్లియ్య, దువ్వూరి సురేష్, పళ్ళ శ్రీనివాసరావు, అయ్యగారు సూరిబాబు, చిక్కం పళ్ళంరాజు, దొమ్మేటి బాబూ ప్రసాద్, నూకపెయ్యి చిన్నా, సత్యాల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి విద్యార్థుల ప్రతిభ



గండేపల్లి అక్టోబర్ 1 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల లో ఫార్మా.డి 6వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ప్రవీణ్ కుమార్ రాయ్ ఇటీవల (28-9-2022 నుండి 30-9-2022) గుంటూరు నందు మలేషియా కు చెందిన క్వెస్ట్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ సంయుక్తంగా నిర్వహించిన మూడు రోజుల అంతర్జాతీయ స్థాయి సదస్సులో "ఈ- పోస్టర్" విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాడని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రవిశంకర్ తెలిపారు. మొదటి బహుమతి గా జ్ఞాపిక, ప్రశంసా పత్రం నగదు బహుమతి గెలిపొందినట్లు డా. రవి శంకర్ తెలిపారు. చి. ప్రవీణ్ కుమార్ రాయ్ ను ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# కొత్త పెన్షన్ అందజేసిన కలుం శ్రీనివాస్ దొర



దేవీపట్నం అక్టోబర్ 01(ప్రభాతవార్త): దేవిపట్నం మండలం పూడిపల్లి పంచాయతీ లో కిడ్ని సంబందిత వ్యాధితో బాధపడుతున్న మేదే రామన్న దొర కి దయాలసిస్ నిమిత్తం కొత్త పెన్షన్ 10000 రూపాయలు మంజూరు అయ్యింది ఈపెన్షన్ పూడిపల్లి సర్పంచ్ కలుం నర్సాయమ్మ ఆధ్వర్యంలో వై సి పి నాయకులు కలుం శ్రీనివాస్ దొర సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సౌమ్య చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది

# ఘనంగా బాలయోగి 71వ.జయంతి




మామిడికుదురు. అక్టోబర్01 ప్రభాతవార్త. : లోక్ సభ మాజీ స్పీకర్ స్వర్గీయ జి.ఎం.సి. బాలయోగి 71 వ.జయంతిని మామిడికుదురు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని మామిడికుదురు మండలం లోని పాశర్లపూడి కొండాలమ్మచింత సెంటర్లో ఉన్న బాలయోగి విగ్రహానికి మాజీ జడ్పి చైర్మన్ నామన రాంబాబు, మాజీ జడ్పిటీసీ మద్దాల కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు మెుల్లేటి శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కోనసీమ అభివృద్ధికి బాలయోగి చేసిన కృషి మరువలేనిదన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు చుట్టుగుల్ల కిషోర్, బోనం బాబు, ఈలి శ్రీనివాస్,జాలెం సుబ్బారావు, ఇంటి గణపతి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు , బాలింతలకు పౌష్టికాహారం అందించాలి



అయినవిల్లి, అక్టటోబర్ 1 (ప్రభాత వార్త ) : గర్భిణీలకు బాలింతలకు సంపూర్ణ ఆహారం అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామ సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ సునీల్ కుమార్ అన్నారు. విలస గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన పౌష్టికాహార మహెూత్సవాల్లో భాగంగా గర్భిణీలకు , బాలింతలకు పౌష్టికాహార పోషణపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ సంపూర్ణ ఆహార పోషణ , గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామంలోని గర్భిణీలకు లిల్లీ మంగేష్కర్ వివరించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహార కిట్లను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు , సూపర్వైజర్లు , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ ను పార్లమెంట్ లో పరిచయం చేసిన ఘనత బలయోగిధి ...బండారు




కొత్తపేట అక్టోబర్ 1(ప్రభాత వార్త) :కోనసీమ అభివృద్ధి కోసం ఎప్పుడూ బాలయోగి తపించే వారిని కోనసీమలో ఆయన చేసిన అభివృద్ధి స్మృతులు ఎక్కడ చూసినా కనిపిస్తాయని. కోనసీమ పార్లమెంట్లో పరిచయం చేసిన ఘనత బాలయోగిది అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు.బాలయోగి జయంతి సందర్భంగా కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న బాలయోగి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ...జిల్లా పరిషత్ చైర్మన్ గా శాసనసభ్యులుగా ,మంత్రిగా పార్లమెంట్ సభ్యులుగా, లోక నభ స్పీకర్ గా అంచలంచెలుగా రాజకీయంగా జాతీయస్థాయిలో ఎదిగి కోనసీమ అభివృద్ధికి ఎంతో సహకరించారని బండారు కొనియాడారు. రావులపాలెం జొన్నాడ , గోపాలపురం సిద్ధాంతం ను కలుపుతూ రెండు బ్రిడ్జిలు రెండవ లైను జాతీయ రహదారి నిర్మాణం. కోనసీమలో ఎన్నో రహదారులు బ్రిడ్జిలు తాగునీటి ప్రాజెక్టులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు ఆయన ఎంతో గాను కృషి చేశారని బండారు అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో ఈ ప్రాంత ప్రజలతో ఆయన అనుబంధం పెనవేసుకుందని అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల కోసం పనిచేసిన గొప్ప నాయకుడు బాలయోగి అని బండారు వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కంఠం శెట్టి శ్రీనివాస్ ధర్నాల రామకృష్ణ, బూసి జయలక్ష్మి భాస్కరరావు గుబ్బల మూర్తి, వంటిపల్లి సతీష్ నల్ల బాబు, ముత్యాల బాబ్జి సలాది నాగేశ్వరరావు, పిల్ల మారుతి,ముద్రగడ సుబ్బారావు, బొరుసు సత్తిబాబు, ఎల్లమెల్లి జగన్మోహన్ , పల్లికొండ సుధీర్, చోడపనీడి బాబు కముజు తాతాజీ, మహమ్మద్ మీరాన్ షరీఫ్,రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'గాంధీ జీ - శాస్త్రి జీ "లకు గణిత చదరాలు తో శుభాకాంక్షలు

## -గాంధీజీ 153 జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జీ 118 వ జయంతి సందర్భంగా గణిత చదరాలు తో నివాళి

గండేపల్లి అక్టోబర్ 1(ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల క్యాషియర్%a%మీడియా మేనేజర్ తోటకూర గంగాధర్ కుమారుడు బాలగణితావధాని తోటకూర వి.ఎస్.ఎస్.సాయి వంశీ ది. 02-10-2022 ఆదివారం జాతిపిత మహాత్మాగాంధీ 153వ జన్మదినం, లాల్ బహదూర్ శాస్త్రి 118 వ జన్మదినం పురస్కరించుకొని మాయా చదరాలు రూపొందించి నివాళు లు అర్పించి తన అభిమానాన్ని చాటుకున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి గారు మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీ, తరువాత జవహర్లాల్ నెహ్రూ కు నమ్మకస్తుడైన అనుచరుడయ్యాడు. 1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశం ప్రభుత్వంలో చేరి జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదటి రైల్వే మంత్రి (1951%--%56), తరువాత హోంమంత్రిగా కాక ఇతర బాధ్యతలు కూడా చేపట్టాడు. నెహ్రూ తర్వాత భారతదేశానికి రెండవ ప్రధానిగా పనిచేశారు.జాతిపిత గాంధీజీ శాస్త్రి జీ ల జయంతి పురస్కరించుకొని తనకు ఎంతో ఇష్టమైన గణిత చదరాలు ద్వారా మహానాయకుడు లకు శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందని వంశీ అన్నారు. ఈ చదరాలలో అడ్డు వరుసలు మొత్తం,విలువ వరసలు మొత్తం,కర్ణాల మొత్తం ఈ విధంగా పలు విధాలుగా ఎటు కూడిన 153 వచ్చే విధంగా అలాగే ఎటు కూడిన 118 వచ్చే విధంగా వేరే వేరే విధాల చదరాలను



రూపొందించి తన అభిమానాన్ని చాటుకున్నారు. జాతీయ పర్వదినాలు,మహనీయుల పుట్టిన రోజు తదితర వేడుకలు ఈ విధంగా గణిత చదరాలు ద్వారా తెలియజేయడం తనకు ఇష్టం అని సాయి వంశీ తెలియజేసారు. వైజాగ్ గాయత్రి విద్యా పరిషత్ నందు తృతీయ సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న సాయి వంశీని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్.నల్లమిల్లి సతీష్ రెడ్డి,ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ డైరెక్టర్ డా.మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, కంస్ట్రక్షన్ డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, గణితావధాని తోటకూర సాయి రామకృష్ణ అభినందించారు.

# గుండెపోటుతో ప్రముఖ రైతు, టిడిపి సీనియర్ నేత కోట్ల శ్రీరామూర్తి మృతి

వి. ఆర్. పురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త : మండల కేంద్రం రేఖపల్లికి చెందిన ప్రముఖ రైతు, సీనియర్ టిడిపి నాయకులు కోట్ల శ్రీరామూర్తి (65) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. బాధితుడికి గడిచిన నాలుగు రోజులుగా జ్వరం వస్తుండటంతో, కుటుంభ సభ్యులు చికిత్స కోసం భద్రాచలం పట్టణంలోని ఒ ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స ఇప్పించారు. శనివారం బాదితుడికి జ్వరం తగ్గటంతో, ఆసుపత్రి నిర్వాహకులు డిచ్చార్జి చేశారు. డిచ్చార్జి అనంతరం ఆసుపత్రిలో నుండి నడిచివస్తు, ఒక్కసారిగా గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచాడు. శ్రీరామూర్తి పార్ధివ దేహాన్ని రేఖపల్లిలోని ఆయన స్వగృహానికి తరలించారు. మృతుడు శ్రీరామూర్తికి భార్యలు రమణ, అక్కమ్మ, సత్యేంద్ర, రవికాంత్ అనే ఇద్దరు కుమారులు, సుమ, రాణి అనే ఇద్దరు ఆడపిల్లలున్నారు.



**శ్రీరామూర్తి మృతి పట్ల వలువురి సంతావం**

గుండెపోటుతో హఠాన్మరణం చెందిన ప్రముఖ రైతు, టిడిపి సీనియర్ నాయకులు కోట్ల శ్రీరామూర్తి పట్ల జడ్ పి టి సి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, మాజీ జడ్ పి టి సి ముత్యాల రామారావు, టిడిపి యువజన విభాగం రాష్ట్ర నాయకులు బొర్రా నరేష్, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

**తహసీల్దార్ ఎన్. శ్రీధర్ నివాళి**

ప్రముఖ రైతు కోట్ల శ్రీరామూర్తి మరణ వార్త తెలుసుకున్న వి. ఆర్. పురం తహసీల్దార్ ఎన్. శ్రీధర్, శ్రీరామూర్తి పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. బాదిత కుటుంభ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీరామూర్తి మరణం బాదాకరమన్నారు.

# శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

మామిడికుదురు.అక్టోబర్01 ప్రభాతవార్త. మండలంలోని అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శనివారం ఒక్క రోజు లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.2,32,005 లు, నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళముల ద్వారా రూ.66,403 లు. వెరశి మొత్తం రూ.2,98,408 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్ తెలిపారు. శ్రీ స్వామి వారిని 3,984 మంది దర్శించుకున్నారని వీరిలో 3,128మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు. చైర్మన్ శ్రీ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# కోనసీమ అభివృద్ధికి వారధి బాలయోగి : గంగుమళ్ళ



అయినవిల్లి,అక్టోబర్ 1 ( ప్రభాత వార్త ) : దివంగత నేత మాజీ లోక్ సభ స్పీకర్ జిఎంసి బాలయోగి కోనసీమ అభివృద్ధికి వారధి అని బాలయోగి చారిటబుల్ వ్యవస్థాపకులు గంగుమళ్ళ శ్రీనివాస్ కొనియాడారు. బాలయోగి 71వ జయంతి వేడుకలు మండలంలోని కె.జగన్నాధపురం గ్రామంలో ఉమామహేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో చారిటబుల్ సొసైటీ మండల కన్వీనర్ అక్కిశెట్టి దుర్గారావు అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు.బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని , కోనసీమ ఖ్యాతిని దేశ రాజధాని ఢిల్లీలో చాటిన మన ప్రాంత మహనీయుడు బాలయోగి అని పేర్కొన్నారు. కోనసీమ ప్రజలు గర్వించే ఏకైక నాయకుడు బాలయోగి అని , కోనసీమ అభివృద్ధికి చారిత్రాత్మక బాటలు వేసిన బాలయోగి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెటలిపారు. ఆయన వారసుడు హరీష్ మాధురికి కోనసీమ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.అదేవిధంగా అయినవిల్లి ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగానున్న బాలయోగి విగ్రహానికి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గిడ్ల వెంకటేశ్వరావు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరావు(బాబి మాస్టర్),దళిత నాయకులు గంటి మల్లేశ్వరావు,సరెళ్ళ నాగ పండు,తెలుగుదేశం పార్టీ నాయకులు మిద్దె పట్టాభి రామారావు,ములికి బుల్లబ్బులు, మండల టిడిపి సెల్ అధ్యక్షులు మోర్త సత్తిబాబు,కాపు నాయకులు నల్లా సత్తిబాబు, సూదా హరిబాబు, సామాజిక కార్యకర్త అల్లం తాసు, కారుపర్తి సూర్యారావు,,ఇళ్ళ సుబ్బారావు,శీలం గణపతి రావు,వాసంశెట్టి శివమణి,అంకం మల్లేశ్వరరావు,పుత్సల త్రిమూర్తులు,కొండేటి నాగేశ్వరరావు, ఏఎంసి మాజీ చైర్మన్ మద్దాల సుబ్రహ్మణ్యశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# రేఖపల్లిలో 45.72 కంటూరు పరిధి పోలవరం ముంపు భూముల సర్వే నిస్పక్షపాతంగా నిర్వహించాలి - గిరిజన నేత బాలు

వి. ఆర్. పురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త : మండల కేంద్రం రేఖపల్లిలోని 45.72 కంటూరు పరిధిలో ముంపుకు గురయ్యే భూములను సోమవారం పోలవరం భారి నీటి పారుదల ప్రాజెక్ట్ రాజమండ్రి భూసేకరణ వారి ఉత్తర్వుల మేరకు, చింతూరు సబ్ డివిజన్ సర్వే సిబ్బంది ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బంది భూముల్లో సర్వే నిర్వహిస్తుండటంతో, సంభందిత భూములకు చెందిన రైతులు తమ తమ భూముల వద్దకు చేరుకొని, సర్వే సిబ్బందికి భూములకు చెందిన వివిధ నకలు పత్రాలను సమర్పించారు. ఈ సంధర్భంగా అక్కడికి చేరుకున్న ఎస్ సి, ఎస్ టి మానటరింగ్ డివిజన్ కమిటి సభ్యులు చిక్కాల బాబులు సర్వే బృంధం సభ్యులతో మాట్లాడారు. సర్వే నిస్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. అర్హులైన బాదిత రైతులకు ఎక్కడ ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు



చేపట్టాలని చెప్పారు. ఈ సర్వేలో రేఖపల్లి నిర్వసిత రైతులు చిక్కాల పోతురాజు, పట్టెల సీతయ్య, చిక్కాల భద్రయ్య, గంగుల ఈశ్వరవు, కొట్టి కాంతమ్మ, సారా వెంకటలక్ష్మి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆ రహదారులపై ప్రయాణం నరకప్రాయమే

అయినవిల్లి, సెప్టెంబర్ 30 ( ప్రభాత వార్త ) : ఆ రహదారులపై ప్రయాణించాలంటే నరకం చూడాల్సిందే... నిత్యం వందలాదిమంది ప్రయాణించే ఆ రహదారిని ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు... ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్ర పోతున్నారు... ప్రజల ప్రాణాలు పోతుంటే చోద్యం చూస్తున్నారు... ఈ రహదారులు రక్తసిక్తం అవుతున్నా... ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు... రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ప్రజల ప్రాణాలు పోతుంటే ఆర్ అండ్ బి అధికారులు నెమ్మకు నీరెట్టినట్లు వ్యవహరిస్తున్నారు. అయినవిల్లి మండల పరిధిలోని ముక్తేశ్వరం నుంచి ముమ్మిడివరం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ఇందుకు నిదర్శనంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ముక్తేశ్వరం నుంచి కె. జగన్నాధపురం గ్రామం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర ఈ రహదారి వెంబడి భారీగా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అదేవిధంగా ఈ రహదారి వెంబడి నిత్యం రాకపోకలు సాగించే అసంఘటిత కార్మికులు , ఉద్యోగులు , విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు తరచూ తిరిగే వాహనదారుల యొక్క వాహనాలు పాడై తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిపై ప్రయాణాలు సాగిస్తే కొన్నాళ్ళకే రిపేర్లకు వస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన ఇటువంటి రహదారులు వెంబడి నిత్యం ప్రయాణాలు



సాగించే స్థానిక ప్రజా ప్రతినిధులకు , ఆర్ అండ్ బి అధికారులకు ఈ రోడ్డుపై పడిన గుంతలు కనబడడం లేదా అని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామీణ రహదారుల పరిస్థితి కూడా అధ్వానంగా మారడంతో ప్రజలు రోడ్లపై ప్రయాణాలు సాగించాలంటే భయపడవలసిన పరిస్థితి నెలకొంది. రోడ్లు ఎంత అధ్వానంగా మారిన సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గాఢ నిద్రావస్థలో ఉన్నారన్న ఆరోపణలు వెల్లి వెతుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు , ప్రజాప్రతినిధులు స్పందించి రహదారులను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే ప్రమాదాల బారిన పడి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వంటి ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సారించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నడిరోడ్డుపై బాహా బాహీకు దిగిన ఐటిఐ విద్యార్థులు.

## - సంఘటన స్థలానికి చేరుకుని కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ ఆకుల


కాకినాడ సిటీ, అక్టోబర్ 1,( ప్రభాతవార్త) : నగరంలో జెయన్టీయూ ఎదురుగా ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో దశరా సందర్భంగా ఆయుధ పూజా కార్యక్రమంలో విద్యార్థుల మధ్య సంఘర్షణ చోటు చేసుకుంది. దీంతో సమాచారం తెలుసుకున్న డియస్పీ బీమారావు కాలేజీ ఆవరణలోకి చేరుకుని సర్పవరం సిఐ ఆకుల మురలీకృష్ణకు సంబంధిత కాలేజిలో జరిగిన ఘటనపై వివరాలు సేకరించమనీ ఆదేశాలు జారీ చేసారు. దీంతో కాలేజీకి సిబ్బందితో చేరుకున్న సిఐ ఆకుల సంఘటన వివరాలు ఆరా తీసారు. ఈ సందర్భంగా సిఐ ఆకుల మీడియాతో మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం దసరా సందర్భంగా కాలేజిలో ఆయుద పూజా కార్యక్రమాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోందని ఈ నేపథ్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రెండు ట్రేడ్ ల విద్యార్థుల మధ్య పాటల బాక్సుల విషయంలో వాగ్వాదం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాలతో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చామనీ విద్యార్థుల మధ్య జరిగిన స్వల్ప సంగర్షణ సద్దుమణిగి



పోయిందనీ తెలిపారు. కాలేజీ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ దసరా సందర్భంగా నిర్వహించిన ఆయుధ పూజా, కార్యక్రమం, విద్యార్థులకు బోజనం ఘనంగా ఏర్పాటు చేసామనీ అయితే విద్యార్థుల మధ్య జరిగిన స్వల్ప సంగర్షణ వెంటనే సద్దుమణిగేలా చేసి వారికి హెచ్చరికలు జారీ చేసామనీ తెలిపారు.

# సామూహిక కుంకుమ అర్చన

ఆత్రేయపురం, అక్టోబర్ 1( ప్రభాతవార్త ) : డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి యొక్క ఆలయంలో శ్రీ మాలికాపరతమ్మ అమ్మవారికి లోక కళ్యాణార్థం ప్రధాన అర్చకుడు రఘు ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవిగా గాజుల తోటి వివిధ రకాలైనటువంటి పుష్పాలతోటి అమ్మవారిని అభిషేకించి మహిళా మణులు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆకట్టుకున్న చిన్నారుల కళా నీరాజనం

ఆత్రేయపురం, అక్టోబర్ 1( ప్రభాతవార్త ) : (ర్యాలి) డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి కాలువ వద్ద వున్న శ్రీ గాయత్రీ లక్ష్మీ సరస్వతి శ్రీ చక్ర దేవాలయం వద్ద దసరా సందర్భంగా అను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్య క్రమం లో ఆలయ ఈవో కృష్ణ చైతన్య, శ్యామ్ మాస్టారు,పేర్రాజు, బాపిరాజు, రాజం రాజు, లక్ష్మిపతి రాజు,నాగరాజు,సుబ్బరాజు,తదితరులు పాల్గొన్నారు



# ఓడలరేవు సాగర సంగమం వద్ద బోటు ప్రమాదం.. ఆరుగురు మత్స్యకారులు సురక్షితం.. ఒకరు గల్లంతు..

అల్లవరం, అక్టోబర్ 01, ( ప్రభాత వార్త): అల్లవరం మండలం ఓడలరేవు నదీ సాగర సంగమం వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన బోటు ప్రమాదంలో ఒక మత్స్యకారుడు సముద్రంలో గల్లంతయ్యాడు. బోటులో ఉన్న మిగిలిన అయిదుగురు మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. ఈ సంఘటనకు సంబంధించి సురక్షితంగా ఒడ్డుకు చేరిన మత్స్యకారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ దుమ్ములుపేటకు చెందిన దాసరి దుర్గ, చీకటి జాను, పెమ్మాడి నాగరాజు, ఉమ్ముడి ధనరాజు, వాసపల్లి రాము, తిర్రిది చిన్నా మొత్తం ఆరుగురు తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఓడలరేవు నుంచి చేపలవేట కోసం ఓడలరేవు నదీ సంగమం మీదుగా సముద్రంలోకి బయలుదేరారు. ఈ క్రమంలో సముద్రంలోకి వెళు_న్న క్రమంలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున అలలు విరుచుకుపడటంతో బోటు అదుపుతప్పి బోల్తా పడిందని తామంతా అతి కష్టం మీద ఈదుకుంటూ ఒడ్డుకు రాగలిగామని, అయితే తిర్రిది చిన్నా అనే వ్యక్తి మాత్రం సముద్రంలో గల్లంతయ్యాడని బోటు యజమాని దాసరి దుర్గ తెలిపాడు. సురక్షితంగా ఒడ్డుకు చేరిన మత్స్యకారులతోపాటు పలువురు సహకారంతో బోల్తా పడిన బోటు తీరానికి చేర్చారు. బోటులో కొంత సరుకు, కొంత నగదు అదేవిధంగా సముద్రంలో వేటసాగించే వలలు సముద్రంలో గల్లంతయ్యాయని తెలిపారు. సంఘటనా స్థలానికి ఓడలరేవు మెరైన్ ఎస్సై తోపాటు సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు



పాల్గొన్నారు. అల్లవరం తాహసీల్దార్ ఎన్వీ సాంబశివ ప్రసాద్ చేరుకుని తీరానికి సురక్షితంగా చేరిన మత్స్య కారులతో మాట్లాడారు. అల్లవరం ఎస్సై శ్రీను నాయక్, మండల మత్స్యశాఖ అధికారి, ఆర్ ఐ దుర్గా శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని గల్లంతైన వ్యక్తి గాలింపు కోసం సోనా బోటు తో గాలింపు చర్యలు చేపట్టారు అయితే గల్లంతయిన వ్యక్తి చిన్నా ఆచూకీ లభ్యం కాలేదు. అతని కుటుంబ సభ్యులు ఓడలరేవు తీరానికి చేరుకుని చిన్నా కోసం రోదించారు. సంఘటనపై బోటు యజమాని దాసరి దుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్లవరం ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు. ఇదిలా ఉంటే బోటు ప్రమాద సమయంలో బోటు లో ఒక్కటి కూడా లైఫ్ జాకెట్లు లేకపోవడం పలు విమర్శలు పాలవుతుంది.

# నేడు ఉపాధిహామీ గ్రామ సభలు నిర్వహించాలి

రాజవొమ్మంగి, అక్టోబరు 1, ప్రభాతవార్త : ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా అన్ని గ్రామపంచాయతీ కేంద్రాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పై గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీఓ కోసు బాపన్నదొర తెలిపారు. 19 పంచాయతీలను రెండు టీమ్ లుగా 10 మంది కమిటీగా పనులను గుర్తిస్తారని అన్నారు. ఒక టీమ్ కు ఏ. పి.ఓ, రెండో టీమ్ కు జె.ఈ టీమ్ లీడర్లు ఉంటారని అన్నారు. పనులు గుర్తించిన తరువాత గ్రామసభలు నిర్వహించే తేదీలను ఎంపీడీఓ వివరించారు.. 7 తేదీన అమినాబాద్, చికిలింత, 10 తేదీన దూసరపాము, వాతంగి, 11 న చేరుకుంపాలెం, లోదొడ్డి, 12 తేదీన తంటికొండ, కిర్రాబు, 13న కొండపల్లి, మారేడుబాక, 14న గడుఓకుర్తి, శరభవరం 15న లబ్బర్తి, జడ్డంగి, 16న బడదనాంపల్లి, లాగరాయి, 17న కింద్ర, వంచంగి, 18 తేదీన రాజవొమ్మంగి పంచాయతికేంద్రాల్లో గ్రామసభలు జరిగిన పిదప పంచాయతీ గ్రామసభ ఆమోదం పొందడం జరుగుతుందని ఎంపీడీఓ అన్నారు..

## నేడు మాంసం విక్రయాలు చేస్తే చట్టపరంగా చర్యలు.. ఎంపీడీఓ కె.బాపన్నదొర

రాజవొమ్మంగి, అక్టోబరు 1, ప్రభాతవార్త : ఆదివారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలో గల అన్ని గ్రామాల్లో కోడి, మేక, ఇతర మాంసములు, చేపలు విక్రయాలు చేయరాదని, అలా చేస్తే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీఓ కె.బాపన్నదొర తెలియజేస్తున్నారు. అమ్మటం, వడ్డించడం చేయరాదని అన్నారు.

# అంగన్వాడీలకు ఫ్రీ స్కూల్ కిట్లు పంపిణీ

గొల్లప్రోలు, అక్టోబర్ 1(ప్రభాతవార్త) : పట్టణం లోని గాంధీనగర్ లో ఉన్నటువంటి వాసవీ కన్యకా పరమేశ్వరీ కళ్యాణమండపంలో శుక్రవారం ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేతులు మీదుగా అంగన్వాడీ ప్రీస్కూల్ కిట్లు అంగన్వాడీలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పోషణ ఆహారం అందిస్తున్నారు అని పిల్లలకు ఆటవస్తువులు ద్వారా వారి యొక్క ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తుందని ప్రతి తల్లి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలోకి పంపించి పోషణలో కూడిన ఆహారాన్ని వారికి అందేలా చెయ్యాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ గంద్రేటి మంగతాయారు, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తెడ్లపు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. మాధవి లత , శాసనసభ్యులు



అనపర్తి అక్టోబర్ 1 ప్రభాతవార్త : అనపర్తి మండలం పీరా రామచంద్రపురం గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం, 21.80 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం మరియు 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ లను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి డా. కె. మాధవి లత ఐ.ఏ.ఎస్. తో కలిసి అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ఫలాలు పేదలందరికీ అందుతున్నాయని, నూతనంగా నిర్మించిన ఈ గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు వేగవంతంగా సేవలు అందుతాయని తెలియజేశారు అలాగే ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు అలాగే రైతులకు రైతు సేవలను మరింత దగ్గరకు చేయాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది తెలియజేశారు. ముఖ్యంగా గ్రామ సర్పంచ్ అయిన సుధాకర్ రెడ్డి గ్రామంలో అన్ని సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారని మరియు ఈ భవనములు కూడా వారి హయాంలోనే జరిగిందని , గ్రామానికి ఎప్పుడూ ఈ విధంగానే సేవ చేయాలని వారికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త చింతా గోపి ఈ గ్రామంలో స్కూల్ దత్తత తీసుకొని స్కూల్ కి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కూడా ఈ గ్రామానికి ఎంతగానో సేవ చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ కె. మాదవి లత మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి విషయంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దీనిలో భాగంగా సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేయడం జరిగిందని అలాగే రైతులకు అన్ని విధాల అండదండగా ఉంటూ భరోసా కల్పించేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆరోగ్య సేవలు విస్తృత పరిచేందుకు వెల్నెస్ సెంటర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థ తీసుకురావడంలో ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ప్రజలు వారి వారి సేవల నిమిత్తం మండల కేంద్రంలో కి వెళ్లి మండల అధికారుల కోసం వేచి చూసే ధోరణి నుంచి మార్పు తీసుకువచ్చి గ్రామ స్థాయిలోనే ప్రజలందరికి కూడా సేవ అందించాలనే ఉద్దేశంతో సచివాలయం వ్యవస్థను ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అనంతరం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తున్న అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని మరియు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి డా. కె. మాధవి లత ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు ), అనపర్తి మండలం జడ్పీటిసి సత్తి గీత వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, శ్రీ చక్ర ఆయిల్స్ మేనేజింగ్ డైరెక్టర్ చింత గోపాలకృష్ణారెడ్డి, సర్పంచ్ తేతల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, ఉప సర్పంచ్ కర్రి శ్రీనివాసరెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి నాగిరెడ్డి, నల్లమిల్లి మణికంఠ రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాస్ రెడ్డి, గంగరాజు, పడాల నాగిరెడ్డి, గంగిరెడ్డి, పొలమూరు భాస్కర్ రెడ్డి మరియు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన లో చేరిన అగ్నికుల క్షత్రియ యువకులు



అమలాపురం, అక్టోబరు1,ప్రభాతవార్త : అమలాపురం నియోజకవర్గం వాసాలతిప్ప గ్రామానికి చెందిన సుమారు 50మంది అగ్నికుల క్షత్రియ యువకులు జనసేనపార్టీ సిద్ధాంతాలు,అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నియోజకవర్గ ఇన్చార్జ్ శెట్టిబత్తుల రాజబాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది.వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోనికి రాజబాబు సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ మీ అందరికీ పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని,అగ్నికుల క్షత్రియులు సమస్యలపై జనసేనపార్టీ నిజాయితీగా పోరాడుతుందని ధైర్యంగా పార్టీ బలోపేతానికి కృషిచేసి అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేద్దాం అని పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,జిల్లా నాయకులు,సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పార్టీ నాయకులు,జనసైనికులు ,వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవా సదస్సు

అమలాపురం, అక్టోబరు1,ప్రభాతవార్త : అమలాపురం మండల న్యాయ సేవాదికార సంస్థ ఆద్వర్యంలో అంతర్జాతీయ వృద్ధ పెన్షన్ స్ డే సందర్భంగా మధర్ థెరిస్సా అనద వృద్ధాశ్రమాన్ని లోక్ అధాలత్ మెంబర్ వికేఎస్ భాస్కర శాస్త్రి సందర్శించారు.ఈ సందర్భంగా వయో వృద్దులు , హక్కులు, తల్లిదండ్రులు వారి సంక్షేమ చట్టం గురించి వివరించారు.చట్టాలను ఏవిధంగా ఉపయోగించు కోవచ్చునో వారికి భాస్కర శాస్త్రి తెలిపారు. ఇందులోసోరపల్లి పద్మిని కుమార్,న్యాయవాది ములపర్తి శ్రీనివాసరావు,బిజెపి బిల్డింగ్ వర్కరస్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల వీరబాబు,సిబ్బంది రమణ , సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్దులకు పాలు, పండ్లు,నిత్యావసర వస్తువులను భాస్కర శాస్త్రి అందజేశారు.

# భక్తులతో కలకలలాడిన తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం



గోకవరం.అక్టోబర్ 1. ప్రభాత.వార్త : గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు. శనివారం పురస్కరించుకుని స్వామివారి సన్నిధిని1700 మంది భక్తులు దర్శనం చేసుకోవడం జరిగినది. అనంతరం ఉదయం మేలుకొలుపు మధ్యాహ్నం 11.45 నిమిషాలకి పంచ హారతులు కార్యక్రమం జరుగాయి శ్రీ స్వామి వారి సన్నిధిని తలనీలాలు 230 మంది భక్తులు సమర్పించడం జరిగినది ఈరోజు స్వామివారి సన్నిధిని అన్నదానం చేయు దాతలు తంటికొండ వాస్తవ్యులు తుట్టా వెంకటరమణ శ్రీమతి సింహాచలం దంపతులు. వారి కుమారుడు తుట్ట శ్రీహరి ప్రసాద్ శ్రీమతి భాగ్యలక్ష్మి వారి కుటుంబ సభ్యులచే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిగినది.శ్రీ స్వామివారి సన్నిధిని శ్రీదేవీ నవరాత్రుల్లో1 భాగంగా. ఆదివారం శ్రీసరస్వతి దేవి పూజ ఉదయం 8 గంటలకు ప్రారంభమగును.05.10.2022 బుధవారం విజయదశమి శ్రీ స్వామివారికి ఉదయం 6.30 నిమిషాలకు అభిషేకం కార్యక్రమం అనంతరం ఉదయం 8.00 గంటలకు గరుడవాహన సేవ సాయంత్రం 6.00 గంటలకు శ్రీస్వామివారి సన్నిధిని శమీ పూజ కార్యక్రమం జరుగును భక్తులందరికీ ఇదే మా ఆహ్వానం శ్రీ స్వామివారి సేవలో కార్య నిర్వాహణాధికారి ఆర్.వి చందన మరియు వి .సూరిబాబు సీరియల్ అసిస్టెంట్ ఆలయ ధర్మకర్త ఛైర్మన్బద్దిరెడ్డి రాంబాబు రెడ్డి (ఛైర్మన్) ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు

# వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



ఆత్రేయపురం, అక్టోబర్ 1( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కాగా ఈరోజు స్వామివారికి 15 లక్షల 48 వేల 368 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. ఆయన శనివారం ఆలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ తెల్లవారుజాము నుంచి భక్తులు కాలినడకన వివిధ మార్గాలు వాహనాలు ద్వారా వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమి గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా పెద్ద సంఖ్యలో భవాని మాలలు ధరించిన భక్తులు స్వామి దర్శనానికి విచ్చేసి ఆలయం ఆవరణలో సందడి చేశారు. ఆత్రేయపురం ఎస్సై సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాడపల్లి గ్రామంలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు. అలాగే కడియపులంకకు చెందిన పట్టపు సురేష్ వినూత్న రీతిలో స్వామివారికి వట్టివేళ్లతో చేసిన మాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, రొట్టె రాజబాబు, శనగల సత్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు కు సహాయ సహకారాలు అందించారు.












# సుమారు 3 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు



శంఖవరం అక్టోబర్1 ప్రభాతవార్త : మడమ తిప్పని మాట మార్చని నాయకుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వైకాపా పార్టీ పాలన అందిస్తున్నారని రాష్ట్రంలో పార్టీ అధికారం చేపట్టిన మూడున్నర ఏళ్లలో వజ్రకూటం గ్రామం లో సుమారు మూడు కోట్ల 34 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచ్ సకురు గుర్రాజు తెలిపారు. గ్రామంలో గల పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పాలనందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు పర్వత ప్రసాద్ పాలనలో సర్పంచ్ గా పనిచేయడం ఎంత ఆనందం ఉ ందన్నారు స్థానిక శాసనసభ్యుని ఆశీస్సులతో గ్రామంలో సిసి రోడ్లు,మినీ వాటర్ ట్యాంక్ లు,వజ్రకూటం నుంచి నెల్లిపూడి మెటల్ రోడ్డు, జలజీవన్ ,నాడు నేడు హెల్త్ క్లీనిక్ ,యఫ్ సి గూడౌన్ ,అముల్ మిల్క్,అలనా కంపెనీ సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు, గ్రామం నుండి కొంతంగి రూట్ ఏర్పాటు,పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది అని అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు 665 మందికి అందజేయడం జరిగింది అని తెలిపారు. గ్రామానికి కత్తిపూడి నుండి 24 గంటలు విద్యుత్ సదుపాయం కల్పించి గ్రామస్తుల చిరకాల వాంఛన్ నెరవేర్చారన్నారు మండలం లోనే అభివృద్ధి గ్రామంగా వజ్రకూట గ్రామం ఏర్పడడంతో అధికార పార్టీలో ఉన్నవారే అభివృద్ధి ఓర్వలేక ప్రతీపక్ష పార్టీలతో చేతులు కలిపి సంక్షేమ పథకాలు పొందుతూ లేని పోనీ ఆరోపనలు చేస్తున్నారు అని అవన్ని అవాస్తవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్రి వీర పుష్ప, విద్యాకమటీ చైర్మన్ కీర్తి వెంకట్రావు,దేవస్థానం చైర్మన్ వాసంశెట్టి వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి),మాజీ ఉప సర్పంచ్ సకురు సోమరాజు, వార్డు మెంబర్ లు పిల్లా ప్రకాషరావు,కందా గంగా ఈశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్

-ఎమ్మెల్యే కన్నబాబు



కాకినాడ రూరల్, అక్టోబర్ 1(ప్రభాతవార్త): సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. రూరల్ మండలం వలసపాకల గ్రామంలో శనివారం రెండవ రోజు జడ్పీటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ జన సందోహం లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. రాష్ట్రంలో సామాజిక తనిఖీ ద్వారా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని, నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనికి జమా చేయడం జరుగుతుందన్నారు. అడుగడుగునా మహిళలు హారతి నిరాజనాలతో ఎమ్మెల్యే కన్నబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నేమాం సర్పంచ్ చిన్న, కృష్ణంరాజు, వెంకటరమణ, నందిపాటి పల్లయ్య, పంచాయతీ కార్యదర్శి అహ్మద్ ఉన్నిసా బీబీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లువైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps